VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

906818

సంపుటి 24 సంచిక 241 | విజయవాడ 9—12—74 సోమవారం | 4 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

సోయుజ్ భూమికి రాక

మాస్కో, డిసెంబరు 8

అంతరిక్షంలో ఆరు రోజులపాటు విజయవంతంగా పరిశోధనలు జరిపి ఇద్దరు వ్యోమగాములతో సోవియట్ ప్రయోగించిన సోయుజ్ - 16 నేడు భూమికి చేరుకున్నది.

ప్రపంచం

"నీకు మరీ లోకంపోకడ తెలియదయ్యా! కోర్టుకెళ్లకుండా చేసినా. అడ్వయిజరీ బోర్డు సిఫారసుతో విడుదలయ్యా."

విధ్వంస శక్తులపట్ల అప్రమత్తత : ప్రధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 8

విధ్వంస శక్తుల ప్రాబల్యం నానాటికి పెరిగిపోతున్నదని ప్రధాని శ్రీమతి గాంధీ నేడిక్కడ ఆందోళన వ్యక్తం చేశారు.

యువ పారిశ్రామికవేత్తల సదస్సును ప్రారంభిస్తూ ఆమె పై విషయంపట్ల ఆందోళన వెల్లడించారు.

కాంగ్రెస్ పశ్చాదీస్తున్న "వర్గ సహకార" సిద్ధాంతాన్ని సవాలు చేసే ఘర్షణ దేశంలో ఉత్పన్నమవుతున్నదని "కాంగ్రెస్ పార్టీ, దాని అదర్శాలు బలహీనమైపోతే వర్గ సంఘర్షణ, ఉద్రిక్తత పెరిగిపోయి మనం అంతర్జాతీయ మర్యాదలకు బలైపోయే ప్రమాదం" ఉన్నదని ఆమె అన్నారు.

కాంగ్రెస్‌పార్టీ భూస్వాములు, బడాపెట్టుబడిదార్ల పార్టీగా చిత్రింపబడుతున్నదనీ అయితే ఎన్నికలను గణనీయంగా పరిశీలించి నట్లయితే భూస్వాములు, బడాపెట్టుబడిదార్లు కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టమవుతుందని శ్రీమతి గాంధీ అన్నారు.

దేశంలోని అన్ని ప్రాంతాలకు, ప్రజానీకంలోని అన్ని వర్గాలకూ కాంగ్రెస్‌పార్టీ చెందుతుందని అసలు దాని బలం అంతా అందులోనే వున్నదని ఆమె చెప్పుకున్నారు.

పేద ప్రజానీకంనుంచి కూడా తమ పార్టీ బలాన్ని కూడగట్టుకుంటున్నదన్నారు.

వర్గపోరాటాలకు కాంగ్రెస్‌కు చుక్కెదురు

వర్గసంఘర్షణలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందనీ, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూలు వర్గపోరాట సిద్ధాంతాలను వ్యతిరేకించారనీ ఆమె స్పష్టంగా చెప్పారు

అన్ని జీవనరంగాల్లోనూ విరాదంధరత అవసరమన్నారు.

యువ పారిశ్రామిక వేత్తల సమస్యలను ప్రస్తావిస్తూ ఈ విదుణంలో పరవతి అంశాలను లోలగించడం సాధ్యం కాదన్నారు.

చిన్న పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహమిచ్చే విధానాన్ని ప్రభుత్వం విడనాడదన్నారు.

ఎ. ఐ. సి. సి. కార్యదర్శిగా పి. వి. ?

అహ్మదాబాద్, డిసెంబరు 8

కేంద్ర మంత్రిగా నియమింపబడిన శ్రీ చంద్రజిత్‌యాదవ్ స్థానంలో ఎ. ఐ. సి. సి ప్రధాన కార్యదర్శిగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును నియమించడం జరుగుతుందని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. కె. బరువా విన్న ఇక్కడ సూచనప్రాయంగా తెలియచేశారు.

పత్రికా విలేకరుల ఇష్టాగోష్టి సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం వున్న ఖాళీస్థలం ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శులు శ్రీమతి మరగాథ చంద్రశేఖర్, శ్రీమతి పూరబి ముఖర్జీ, అజీజ్ ఇమామ్‌లను పంపించిన ఎటువంటి మార్పులుండవని అన్నారు.

గుజరాత్ కాంగ్రెసుపార్టీ అడ్‌హాక్ కమిటీని పునర్వ్యవస్థీకరించే అవకాశమున్నదని కూడ శ్రీ బారువా అన్నారు.

అంతకుముందు యిక్కడకు 200 కిలోమీటర్లదూరంలోనున్న మాండ్వపట్ట మూడు రోజులపాటు జరిగే కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణా శిబిరాన్ని శ్రీ బారువా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూకమ్యూనిస్టుపార్టీతో పొత్తుపెట్టుకునే అవకాశం లేదన్నారు.

అయితే వివిధ రాష్ట్రాలలో నెలకొనివున్న పరిస్థితులను బట్టి కమ్యూనిస్టుపార్టీతో సర్దుబాట్లు చేసుకోవటం జరిగిందన్నారు. బీహారులో కమ్యూనిస్టుపార్టీ సహకారంతో జయప్రకాశ్ సవాలును ఎదుర్కొంటున్నాము. కేరళలో కమ్యూనిస్టుపార్టీతో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నాం. అయితే గుజరాత్‌లో ఆ పరిస్థితిలేదు అని ఆయన చెప్పారు.

నాగార్జునసాగర్‌లో కాంగ్రెస్ శిబిరం

హైదరాబాద్, డిసెంబరు 8

శిక్షణా శిబిరాలకు సంబంధించిన ఏ. ఐ. సి. సి. సబ్‌కమిటీ నిన్న యిక్కడ సమావేశమై నాగార్జునసాగర్‌లో రాష్ట్రీయస్థాయి రాజకీయ శిబిరాన్ని నిర్వహించాలని, ఇందుకు తగిన ఏర్పాట్లను తుదిరూపు మివ్వాలని నిర్ణయించింది

అభ్యర్థులను మాత్రమే ఈశిబిరంలోకి అనుమతించాలని నిర్ణయించింది. ఈ శిబిరంలో పర్యించే అంశాలనుకూడా నిర్ణయించింది,

ఇటీవల నరోరాలో ఎ. ఐ. సి. సి. నిర్వహించిన శిబిరంలాగే రాష్ట్ర శిబిరం కూడా నిర్వహించబడుతుంది.

వచ్చే జనవరి 11 వ తేదీ తరువాత మూడు రోజులపాటు డి. సి. సి. శిబిరాలను కూడా నిర్వహించాలని సబ్‌కమిటీ నిర్ణయించింది.

నాగార్జునసాగర్‌లో జరుగనున్న రాష్ట్ర శిబిరం ఏర్పాట్లను పరిశీలించేందుకు ఎ. ఐ. సి. సి పరిశీలకులు శ్రీ శంకర్‌దయాళ్‌సింగ్ (యం. పి.) ఇక్కడకు వచ్చారు. సబ్‌కమిటీ సమావేశంలోకూడా ఆయన పాల్గొన్నారు.

ఎ.పి.సి.సి ప్రధాన కార్యదర్శి శ్రీహయగ్రీవాచారి, అర్రేంజింగ్ కార్యదర్శి శ్రీ టి. వెంకట్రామయ్య, ఆహ్వానసంఘ అధ్యక్షులు ఎమ్మెల్సీ మంత్రి శ్రీ పి. పుచుపోత్తమరెడ్డి, శ్రీ శంకర్‌దయాళ్‌సింగ్‌లు ఈ నెల 6 వ తేదీ నాగార్జునసాగర్‌ను సందర్శించి శిబిర స్థలం, వసతి తదితర ఏర్పాట్లను తుదిరూపు మివ్వాలి.

సబ్ కమిటీ సమావేశానికి శ్రీయుతులు వెంకట నారాయణ, వి. బి. రాజు, పి. వి. నరసింహారావు, జె. చొక్కారావు పి. రంగారెడ్డి, పి. పుచుపోత్తమరెడ్డి; హయగ్రీవాచారి, కొండాలక్ష్మణ్ బాపూజీ టి. వెంకట్రామయ్య తదితరులు హాజరయ్యారు

సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ ద్వివేది మృతి

బొంబాయి, డిసెంబర్ 8

సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎస్.ఎస్. ద్వివేది నేడిక్కడ కాన్సర్ వ్యాధితో మరణించారు. ఆయన వయస్సు 62 సంవత్సరాలు.

శ్రీ ద్వివేదికి భార్య, ముగ్గురుకుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆర్ ఎమ్ కాంటావాలా, ఇతర న్యాయవాదులు ఆస్పత్రికి వెళ్ళి తమ సంతాపం ప్రకటించారు.

"నటరాజ విగ్రహం కొనుగోలు చట్టబద్ధమే" సైమన్ వాదన

లాస్ ఏంజెల్స్, డిసెంబరు 8

భారతదేశానికి చెందిన నటరాజ విగ్రహాన్ని తాను చట్టబద్ధంగానే కొన్నట్లు దాని చరిత్ర ఆధారాలు చూపగలనని అమెరికాకు చెందిన కోటీశ్వరుడు, పెద్దబిడాయినాన్సీ సైమన్ నేడిక్కడ అన్నారు.

తనపై భారతదేశం 10 లక్షలకు సూట్ వేసిన విషయాన్ని విలేకరులు తన దృష్టికి తీసుకురాగా ఆయన పై విధంగా అన్నారు.

"భారతదేశం అభ్యర్థనాన్ని తిరిగి పొందవచ్చు అయితే ఇలా బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా వాళ్ళు దాన్ని చేజిక్కించుకోలేరన్నది మాత్రం సత్యం" అని ఆయన అన్నారు.

కొద్ద్రత్తగా ఒకటికి పదిసార్లు ఆలోచించి సంప్రదించాకనే తాను విగ్రహాన్ని కొన్నానన్నారు

నాన్సీ సైమన్ యిప్పటికి 8 కోట్ల డాలర్ల విలువగల కళాఖండాలను సేకరించారు.

సోవియట్ - అమెరికా ఒప్పందం తిరస్కరిస్తే తీవ్ర పరిణామాలు

—హెన్రీ కిసింగర్

వాషింగ్టన్, డిసెంబరు 8

అణ్వాయుధాల పరిమితిపై సోవియట్‌తో చేసుకున్న ఒప్పందాన్ని అమెరికా పార్లమెంటు అంగీకరించని పక్షంలో తీవ్రమైన పరిణామాలు ఏర్పడగలవని అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింగర్ నిన్నయిక్కడ ప్రకటించారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్, అమెరికా అధ్యక్షులు గెరాల్డ్ ఫోర్డులమధ్య వాడివేడిగా జరిగిన శిఖరాగ్ర చర్చల్లో అణుధార పరిమితిపై గణనీయమైన పురోగతి సాధించ బడిందన్నారు.

మారిన ఒప్పందాన్ని పార్లమెంట్ తిరస్కరించిన పక్షంలో సయోధ్యపట్ల అమెరికా దౌత్యానాలపై సోవియట్‌కు తీవ్రమైన అనుమానాలు ఏర్పడగలవని అన్నారు.

అయుధాల పరిమితిపై కుదిరిన అంగీకారం అయుధపోటీకి స్వస్తిచెపుతుందనీ, వ్యూహరీత్యా పరిమితిని లగ్గించినందువల్ల మాత్రం స్వల్పంగానే వుంటుందన్నారు,

విజయవాడలో లక్ష రూపాయల బియ్యం స్వాధీనం

విజయవాడ, డిసెంబరు 8

విజయవాడలోని రెండు బియ్యం షాపులపై విభాగ అధికారులు దాడిచేసి లక్ష రూపాయల విలువ చేసే 484 క్వింటాళ్ళ బియ్యాన్ని పట్టుకున్నారు.

ఈసందర్భంగా లెక్కలకుసంబంధించిన అనేక అవకతవకలు అరోపణలపై కోట శ్రీరాములు, శ్రీ పోము మల్లికార్జునరావులను అరెస్టు చేశారు.

భారత్‌ను పట్టిపీడిస్తున్న 740 బహుళజాతీయకార్పొరేషన్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 8

బహుళ జాతీయ కార్పొరేషన్లు ప్రాంచీలుగానూ కానీ లేక వాటి అనుబంధ సంస్థలుగా కానీ మొత్తం 740 విదేశ కంపెనీలు భారత దేశంలో పనిచేస్తున్నాయి.

అందులో 538 విదేశాల్లోని కంపెనీలు ప్రాంచీలుగానూ మిగతావి భారత కంపెనీల్లో మెజారిటీ షేర్‌హోల్డర్లుగానూ, పనిచేస్తున్నాయని యిటీవల జరిపిన సర్వేలో వెల్లడైంది.

విదేశ కంపెనీల ప్రాంచీలుగా పనిచేసే సంస్థలు కంపెనీల చట్టం (1956) 591 సెక్షన్ మేరకు యిక్కడ రిజిస్టర్ కావల్సివుంటాయి. వీటిపై విదేశ కంపెనీలదే పూర్తి యాజమాన్యం.

ఇక్కడి కంపెనీలలో మెజారిటీ ప్రాతినిధ్యం కలిగిన సంస్థల్లో ఎక్కువ భాగం బ్రిటన్, అమెరికా, పశ్చిమ జర్మనీ, స్విట్జర్లాండ్, కెనడా, ఇటలీ స్వీడన్, జపాన్‌లకు చెందినవే.

వీటిలో బ్రిటన్‌ది ప్రథమ స్థానం, అమెరికాది ద్వితీయ స్థానం.

బ్రిటన్‌కు చెందిన 140 అనుబంధ కంపెనీలు యిక్కడ పనిచేస్తున్నాయి. పోతే అమెరికాకు చెందిన 28 ప్రాంచీ కంపెనీలు యిక్కడ పనిచేస్తున్నాయి. ఈ 28 కంపెనీలపై వాటి తాలూకు మాతృ కంపెనీదే పూర్తి యాజమాన్యం హక్కు.

ప్రాంచి కంపెనీల్లోకాక పై దేశాలన్నీ తమని యిక్కడ తమ అనుబంధ కంపెనీలలో రు. 180 78 కోట్ల పెట్టుబడులు పెట్టి కూచున్నాయి.

ఇందులో బ్రిటన్ రు. 119 96 కోట్ల పెట్టుబడి పెట్టింది. బ్రిటన్‌కు చెందిన 56 కంపెనీలలో భారత ప్రభుత్వానికి కాని, భారతీయ పెట్టుబడిదారులకు కాని నయాపైసాకూడా వాటాలేదు. వాటిపై పూర్తి యాజమాన్యం వారిదే.

అలా భారత కంపెనీల్లో కూడా బ్రిటన్‌కు చెందిన కంపెనీలు రు. 23 49 కోట్ల మేరకు పెట్టుబడులు పెట్టాయి.

భారత ప్రభుత్వానికి కాని, పెట్టుబడిదారులకు కాని నయాపైసా కూడా వాటాలేని కంపెనీలు అమెరికాకు చెందినవి కూడ 11 ఉన్నాయి. ఈ 11 కంపెనీలు అమెరికా అనుబంధ కంపెనీలుగా పనిచేస్తున్నాయి.

పోతే భారత కంపెనీల్లో పశ్చిమ జర్మనీ రు. 456లక్షల పెట్టుబడిపెట్టింది అలాగే కెనడాకు చెందిన ఒక కంపెనీ యిక్కడి కంపెనీలో రు. 1172 లక్షల పెట్టుబడి పెట్టింది. 3 భారత కంపెనీల్లో స్వీడన్ కంపెనీలు పెట్టుబడులుపెట్టాయి

స్విట్జర్లాండ్‌కు చెందిన వివిధ కంపెనీలు యిక్కడి కంపెనీల్లో దాదాపు 735 లక్షలు పెట్టుబడులు పెట్టాయి.

వీటికితోడు ఆదేశానికి చెందిన 11 అనుబంధ కంపెనీలు యిక్కడ పనిచేస్తున్నాయి

హిందూమహాసముద్రంలో నౌకాస్థావరాలపట్ల ఆందోళన

డి. యం. కె. జనరల్ కౌన్సిల్ చే

మధురై, డిసెంబరు 8

హిందూ మహాసముద్రంలో అమెరికా, బ్రిటన్‌లు నౌకా స్థావరాలు ఏర్పాటు చేయటంపట్ల డి. యం. కె జనరల్ కౌన్సిల్ నేడు ఒక తీర్మానంలో తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది

ఆసియా, ప్రపంచ శాంతికి ప్రమాదకరంగా వున్న ఈదేశాల పైబలిని తీవ్రంగా అరికించింది బి.రా.స ల్ ఈ సమస్యను ప్రస్తావించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరింది.

కావేరి జలాల వివాదానికి సామరస్య పూర్వక పరిష్కారాన్ని కనుగొన్నందుకు గాను కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు, తమిళనాడు, కేరళ, కర్నాటక ముఖ్యమంత్రులకు ఈ సమావేశం ఒక తీర్మానంలో అభినందనలు తెలిపింది.

ఆహార ఉత్పత్తి, విద్యుత్ ఉత్పాదన అను దృష్టిలో వుంచుకొని అంతర్రాష్ట్ర జల వివాదాలకు శాశ్వత పరిష్కారాన్ని కనుగొనవలసిందిగా కేంద్రాన్ని కోరింది

రెండురోజులపాటు జరిగిన ఈ సమావేశం నేడు ముగిసింది. వివిధ అంశాలపై సమావేశం 20 తీర్మానాలను ఆమోదించింది.

బస్సు ప్రమాదంలో మరణించినవారికి సాయం

ఇటీవల కొడైకెనాల్‌వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రు. 50 నేల చొప్పున చెల్లించటం జరుగుతుందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడిక్కడ ప్రకటించారు.

22 కుటుంబాలకు చెందిన 27 మంది ఈ ప్రమాదంలో మరణించారు.

జెక్ ప్రధాని ప్రాగల్‌కు వీడ్కోలు

బొంబాయి, డిసెంబరు 8

జెకోస్లొవేకియా ప్రధాని లుబోమీర్ స్ట్రౌగల్‌కు, ఆయన సతీమణికి నేడు బొంబాయి విమానాశ్రయంలో ఘనమైన వీడ్కోలు చెప్పబడింది

భారతదేశంలో వారంరోజుల పర్యటన పిదప వారు ప్రేగ్ బయలుదేరి వెళ్ళారు.

మహారాష్ట్ర గవర్నరు శ్రీ అలియావర్ జంగ్, ఆయన సతీమణి, పలువురు మిలటరీ, పోలీసు అధికారులు వీడ్కోలు చెప్పేందుకు విమానాశ్రయానికి వచ్చినవారిలో వున్నారు.

రంజీట్రోఫీ క్రికెట్ మ్యాచ్ "డ్రా"

హైదరాబాద్‌కు 6 పాయింట్లు

హైద్రాబాద్, డిసెంబరు 8

హైద్రాబాదు లాల్‌బహదూర్ స్టేడియంలో గత మూడు రోజులుగా తమిళనాడు-హైద్రాబాద్ జట్ల మధ్య జరుగుతున్న రంజీట్రోఫీ క్రికెట్ మ్యాచ్ "డ్రా"గా ముగిసింది.

మొదటి ఇన్నింగ్స్‌లో హైద్రాబాద్ 65 పరుగుల ఆధిక్యతతో ఉండి బోనస్ పాయింట్‌తో సహా మొత్తం 6 పాయింట్లు సాధించింది.

తమిళనాడు మూడు పాయింట్లు సాధించింది.

స్కోరు వివరాలు :

తమిళనాడు మొదటి ఇన్నింగ్స్ : 241

హైదరాబాదు మొదటి ఇన్నింగ్స్ : 306

తమిళనాడు రెండవ ఇన్నింగ్స్ : 104 (9 వికెట్లకు).

హైదరాబాదు రెండవ ఇన్నింగ్స్ : 26 (వికెట్ నష్టపోకుండా)

తమిళనాడు ఓపెనర్ మైకేల్‌రాజ్ 108 పరుగులు చేయటం నేటి విశేషం.

జలంధర్ క్రికెట్ పోటీ 'డ్రా'

గత మూడు రోజులుగా జలంధర్‌లో వెస్టిండీస్ ఉత్తర మండలం జట్లమధ్య జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ "డ్రా"గా ముగిసింది

స్కోరు వివరాలు :

వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్ : 410 (5 వికెట్లకు) డిక్లేర్.

ఉత్తర మండలం :

302 9 వికెట్లకు డిక్లేర్)

వెస్టిండీస్ రెండవ ఇన్నింగ్స్ : 238 (4 వికెట్లకు)

పార్లమెంట్‌కు రాజీనామా

వాజ్‌పాయ్ ప్రకటన

గంగానగర్, డిసెంబరు 8

పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు జనసంఘ్ నాయకులు శ్రీ వాజ్‌పాయ్ నేడిక్కడ ప్రకటించారు.

పార్టీ అనుమతి లభించిన వెంటనే రాజీనామా పత్రాన్ని లోక్‌సభ స్పీకర్‌కు పంపిస్తానని అన్నారు.

బీహార్ అసెంబ్లీ రద్దుకు జయప్రకాశ్ కొనసాగిస్తున్న ఉద్యమానికి తమ పార్టీ మద్దతును పునరుద్ఘాటిస్తూ సర్వోదయ నాయకునితో కొన్ని బేదాభిప్రాయ అన్నప్పటికీ సామాజిక మార్పు అవశ్యకత పట్ల ఉభయులమూ ఏకీభవిస్తున్నామని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు

లోక్‌సభ వ్యవధిని కుదించే హక్కు ప్రధానికే వున్నట్లయితే తాము ఎన్నుకున్న శాసనసభ రద్దు కావాలని డిమాండ్ చేసే హక్కు ప్రజలకు ఎందుకు లేకుండా పోవాలని ఆయన అన్నారు

"సంపూర్ణ పరివర్తనకోసం సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడవలసిన" అవసరం వుందన్నారు.

జయప్రకాశ్‌ను ఆయన ఆందోళనను సోషలిస్టు పత్రికలు విమర్శిస్తున్నాయని యిది విజయానికి మన అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం తప్ప మరొకటికాదని ఆయనచెప్పుకున్నారు

ప్రధాని శ్రీమతి గాంధీ మధ్యంతర ఎన్నికలు జరపాలనుకుంటే అందుకు తాము కూడా సిద్ధంగానే వున్నామని అయితే ఎన్నికల తుట్టాన్ని నవరించాలని ఆయన అన్నారు.

అన్ని పార్టీల ఎన్నికల అమ్ము ప్రతిపత్తమే భరించాలన్నారు.

మలేషియా యూనివర్శిటీ సైన్యం స్వాధీనం

కౌలాలంపూర్, డిసెంబర్ 8

మలేషియా యూనివర్శిటిని నేడు సైన్యం స్వాధీనం చేసుకుంది.

గత వారం రోజులుగా యూనివర్శిటీ విద్యార్థులు అధికధరలకు వ్యతిరేకంగా నగరంలో ప్రదర్శనలు కొనసాగిస్తున్నారు.

సైన్యం సరిగ్గా తెల్లవారుజామున యూనివర్శిటీ ఆవరణలో అడుగుపెట్టింది.

సైనికులు హాస్టల్‌లోని ప్రతి రూము సోదా చేస్తున్నట్లు విద్యార్థులు తమకు టెలిఫోన్‌లో తెలిపారని రాయిటర్ విలేకరి రాస్తున్నారు

అరెస్టుల వార్తలు వెంటనే తెలియలేదు.

పనిదినాల నష్టం తగ్గుదల

బొంబాయి, డిసెంబరు 1

1972 లో మొత్తం 2 కోటి 54 లక్షల పని దినాలు కుంటుపడగా ఆనంతర 1973 లో కోటి 79 లక్షలకు తగ్గిందన్నారు

1973-74 సంవత్సరపు రిజర్వ్‌బ్యాంక్ నివేదికలో పై విషయం తెలిపారు.

1972 లో పత్తిమిల రంగంలో ఎక్కువ పనిదినాల నష్టం జరగ్గా 1973 లో బొగ్గు తవ్వకం గనుల్లో ఎక్కువ పనిదినాల నష్టం జరిగిందని అందులో తెలిపారు.

చావన్, కమల్‌హుస్సేన్ చర్చలు

ఢాకా, డిసెంబరు 8

భారత, బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రులు చావన్, కమాల్‌హుసేన్‌లు నేడిక్కడ ఉభయదేశాలకు ఆసక్తికరమైన అంశాలపై చర్చలు జరిపారు, చర్చలు రెండుగంటల పాటు జరిగాయి. అరగంటసేపు వారిరువురు సహాయకులు లేకుండా చర్చించారు

అనంతరం శ్రీ చావన్ విలేకరులతో మాట్లాడుతూ ద్విపక్ష సంబంధాలతోపాటు అనేక సమస్యలపై చర్చించామన్నారు.

చర్చల సందర్భంగా శ్రీ చావన్‌కు విదేశాంగ కార్యదర్శి కేవల్‌సింగ్, సంయుక్త కార్యదర్శి కె. పి. మీనన్, ఆర్థిక విభాగం డైరెక్టర్ అజ్మానీ ప్రభృతులు, కమాల్ హుసేన్‌కు బంగ్లా విదేశాంగ కార్యదర్శి ఎకర్డీన్‌అహ్మద్, న్యూఢిల్లీలోని హైకమిషనర్ ఎ. ఆర్. మాలిక్, విదేశీవాణిజ్య కార్యదర్శి మామర్ ఇస్లాం ప్రభృతులు సహాయకులుగా పాల్గొన్నారు

మృతవీరుల స్థూపం సందర్శన

ఢాకా, డిసెంబరు 8

బంగ్లాదేశ్‌లో పర్యటిస్తున్నభారతవిదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చావన్ యిక్కడ 40 కిలోమీటర్ల దూరంలో సవార్‌లో వ్యూహ వీరుల స్మారకస్థూపంపై నేడు పుష్పగుచ్ఛాలు వుంచారు.

ఈ సందర్భంలో సైనికవందనాన్ని స్వీకరించారు. భారత హైకమీషనర్ శ్రీ సమర్‌సేన్ ఇతర అధికారులు కూడా హాజరయ్యారు.

శ్రీ చావన్ ఒక ప్రకటనలో బంగ్లాదేశ్ విముక్తికి ప్రాణాలొడ్డిన వారి స్మారకస్థూపాన్ని దర్శించడానికి గర్వపడుతున్నానని అన్నారు.

వారిత్యాగాన్ని ధైర్యాన్ని చిరస్థాయిగా ఈ ప్రదేశం గుర్తు చేయగలదని అన్నారు.

రాతియుగం ప్రదేశాలు

చండీఘర్, డిసెంబరు 7

హిమాచల్ ప్రదేశ్‌లోని నర్కెండా ప్రాంతంలో రాతియుగంనాటి ప్రదేశాలు కనుగొనబడ్డాయి.

బ్యాంకింగ్‌లో ఆంధ్రప్రదేశ్ వెనుకబాటుతనం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, డిసెంబరు 8

బ్యాంకింగ్ పరిశ్రమలో ఆంధ్రప్రదేశ్ వెనకబడి వుండటం వల్ల పలువురు వక్తలు నేడిక్కడ ఆందోళన ప్రకటించారు

మారుతున్న ఆర్థిక సామాజిక విలువలు, ప్రజల ఆశల దృష్టిలో వాణిజ్య బ్యాంకులు నిర్వహించవలసిన పాత్రగూర్చి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సూపర్వైజింగ్ ఆఫీసియర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సదస్సులో పలువురు పాల్గొన్నారు.

దేశంలో సగటున ప్రతి 32 వేల మందికి ఒక బ్యాంకు వుండగా ఆంధ్రప్రదేశ్‌లో 35 వేల మందికి ఒక బ్యాంకు వున్నది. పంజాబ్‌లో 16 వేలమందికి, కేరళ, కర్ణాటకలలో 18 వేలమందికి ఒక బ్యాంకు సేవ చేస్తున్నది. దేశంలో మొత్తం 440 లక్షల మంది డిపాజిట్లు, 60 లక్షలమంది రుణాలు తీసుకొనగా ఆంధ్రప్రదేశ్‌లో 24 లక్షల మంది డిపాజిటర్లు 6 లక్షలమంది రుణం తీసుకొన్నవారు వున్నారు.

సదస్సును అధ్యక్షత వహించిన రోళ్ల శివనాలాల మంత్రి శ్రీ తనుమోలు వెంకట్రావు ప్రసంగిస్తూ రుణాలను త్వరగా యివ్వాలని సూచించారు.

సదస్సు ప్రారంభించిన వ్యాయశాఖ మంత్రి శ్రీ ఆసిఫ్‌పాషా ప్రసంగిస్తూ బ్యాంకింగ్ వ్యవహారాలను ఎగుమతి చేయడానికి ఒక నిపుణ సంస్థను ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వానికి సూచించగలమన్నారు. 80 శాతం జనాభా గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తుండగా 80 శాతం బ్యాంకింగ్ నగర ప్రాంతాలలో జరుగుతున్నదన్నారు.

బ్యాంకింగ్ ప్రాముఖ్యతను ప్రజలవద్దకు వెళ్ళి వివరించాలని శాసనసభ్యుడు శ్రీ డి. రామారావు సూచించారు. బ్యాంకులు జాతీయం చేసినపుడు తమకు రుణాలు లభించగలవని రైతులు ఆశించారని, అవి పొరపాటనివారు గ్రహించారని జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అన్నారు. స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా లోకల్‌బోర్డు సభ్యుడు శ్రీ ఇ. బి. వి. రామయ్య ప్రసంగించారు

అఖిలభారత స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్వీసింగ్ స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ పి. కోటయ్య సదస్సుగూర్చి వివరించారు. దేశం మొత్తంమీదగల డిపాజిట్లలో 40 శాతం ఆంధ్రాలో, 52 శాతం బొంబాయి, కలకత్తా దిల్లీ, మద్రాసులలో వున్నాయన్నారు. 8 కోట్ల రైతులలో 24 లక్షల మంది మాత్రమే వాణిజ్య బ్యాంకులనుండి రుణాలు పొందగలుగుతున్నారన్నారు.

విజయవాడ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ పి. యస్. జి. కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు.

రు. 2500/- ల వరకు
నగదు బహుమతులు పొందండి
క్రిష్టమస్, సంక్రాంతి పండుగలకు తగ్గింపు ధరలు

నాణ్యమైన సరికొత్త వస్త్రములపై 5% నుండి 25% వరకు
రెంట్స్ రెడీమేడ్ వస్త్రములపై 25% నుండి 50% వరకు
తగ్గింపు ధరలతోపాటు ఆకర్షణీయమైన నగదు బహుమతులు పొందండి
మా యీ క్రింది ధరములలో దేనిలోనైననూ కొన్న ప్రతి రు. 25/- లకు మించిన నగదు బిల్లుమీద ఒక కూపనుస్టాంపు సంపాదించి బహుమతి పొందండి.

బహుమతులు:

ప్రథమబహుమతి: రు. 2,500/- ద్వితీయబహుమతి: రు. 1,116/- తృతీయబహుమతి: రు. 558/-
101 కన్సోలేషన్ బహుమతులు అందమైన ఫాన్సీ టర్కీ టవల్స్ 1 చొ॥

ఈ పథకము 9-12-74 నుండి 15-1-75 వరకు మాత్రమే

వేలకొలది గ్యారంటీ రంచి, ధర్మవరం, బెంగుళూరు, బెనారస్, ఆరణి పట్టుచీరలు 100% పెరిలిన్, నైలెక్స్ నైలాన్, ఆర్లాన్ ప్రింటు చీరలు, టెరీన్ షూటింగులు, షర్టింగులు, నాణ్యమైన అప్పారకముల మిల్లు, చేనేత, ఉలెన్ వస్త్రములకు

1) లక్ష్మి జనరల్ స్టోర్సు 2) లక్ష్మి హోరూమ్ 3) లక్ష్మి డిపార్టుమెంటుస్టోర్
4) లక్ష్మి హ్యాండులూమ్ టెక్సుటైల్స్ 5) లక్ష్మి సిల్కు హౌస్
బీసెంట్ రోడ్ - గవర్నరుపేట
6) బిస్తా లక్ష్మిపతిశాస్త్రి (ధరం) 7) వస్త్రసుందరి,

బ్రాంచి : కాంగ్రెస్ ఆఫీస్ రోడ్ కాళేశ్వరరావు రోడ్ విజయవాడ-2

వివరములకు మా సాపులవద్ద విచారించి తెలుసుకొనండి

Phones : 77052, 73467, 77055, 75033, 73441

మరా : బహుమతుల పంపకం విషయంలో సర్వాధికారములు మావే

కృతజ్ఞత

మేము

న్యూక్లాత్‌షోరూమ్

ప్రారంభించి

నేడు 5 వ సంవత్సరములో ప్రవేశించుచున్న సందర్భమున మావ్యాపారఅభివృద్ధికి గత 30సంవత్సరములనుండి తోడ్పడుచున్న ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞత తెలియపరచుకొనుచున్నాము.

శుభకార్యములకు,
పండుగలకు
సరికొత్త రకాలు, తగ్గింపు ధరలలో
మీరుకోరిన అన్ని డిజైన్లలో వచ్చినవి.
దయచేయగలందులకు తోరుచున్నాము.

చల్లా బులిశివయ్య&కో

భీమవరం ఫోను : 227

గమనిక : ఇటీవల తగ్గిన రేట్లలో అన్ని రకములు వచ్చినవి.

విశాలాంధ్ర

1974 డిశంబరు 9 సోమవారం

మకారియోస్ తిరిగి రాక

సైప్రస్ ప్రజల నాయకుడు, అధ్యక్షుడు మకారియోస్‌కు స్వదేశంలో అఖండ స్వాగతం లభించింది. నాటో కుట్రదారులకు ఇది చెంపపెట్టు. అలీన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తూ శాంతి, ప్రజాస్వామ్య పంథాలో పయనిస్తున్న మకారియోస్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు, సైప్రస్‌ను నాటో కీలుబొమ్మగా మార్చేందుకు అయిదు నెలల క్రితం జరిగిన విద్రోహ కుట్ర ఫలితంగా ఆనాడు మకారియోస్ దేశం విడిచి వెళ్ళిపోవలసి వచ్చింది. ఆ తరువాత సైప్రస్‌లో యుద్ధం ప్రజ్వరిల్లడం, టర్కీ సైన్యం కొంత భూభాగాన్ని ఆక్రమించటం, గ్రీసు, టర్కీ సైన్యాలు సైప్రస్‌లో తిష్టవేసుకొని కూర్చుండటం జరిగింది.

ఆ నాటి గ్రీకు సైనిక ముఠా ప్రభుత్వం సైప్రస్‌లో సాగించిన కుట్ర గ్రీకు సైనిక ముఠాకే ఎదురుదెబ్బ తగలటంతో ఆ ప్రభుత్వస్థానే గ్రీసులో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడింది. గ్రీసులో సామ్రాజ్యవాదవ్యతిరేక ప్రజా వెల్లువ విజృంభించటంతో నాటో కూటమి సైనిక మండలి నుండి గ్రీసు ఉపసంహరించుకుంది. సైప్రస్ స్వాతంత్ర్యం, సర్వం సహాధికారం, భౌగోళిక సమగ్రతలను సంరక్షించాలని సైప్రస్ ప్రజలతోపాటు ప్రపంచ ప్రజాసీకం ఎలుగెత్తి చాటింది. ఐరాసలోనూ, వెలుపలా సోవియట్ తిడితర సోషలిస్టుదేశాలు, భారతదేశం లాంటి అలీనదేశాలు సైప్రస్ ప్రజల స్వాతంత్ర్యానికి అండగా నిలబడ్డాయి.

నాటో దురాక్రమణ శక్తులు సృష్టించిన సైప్రస్ సంక్షోభం ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమయింది. అహార సంక్షోభం సంభవించింది. 2 లక్షల మంది ప్రజలు కొంపగోడూ వదలి, దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. వేలాది మంది మరణించారు. ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది.

నికోషియాలో తాత్కాలిక అధ్యక్షుడు క్లెరైడ్స్, టర్కిష్ సైప్రస్టేట్ల నాయకుడు డెంక్టాస్ గత నెలలో జరిగిన సంభాషణలు ఖైదీల మార్పిడి పాఠశాలల పునఃప్రారంభం లాంటి సమస్యలు పరిష్కారం కావటానికి దోహదం చేసాయి. నవంబరు 6 న సైప్రస్ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న పట్టణ గ్రామీణ ప్రాంతాలన్నింటిలో కర్ఫ్యూను ఎత్తివేయడం జరిగింది.

డిసెంబరు 1 వ తేదీన గ్రీకు ప్రధాని కారమాన్లిస్, మకారియోస్‌ల మధ్య జరిగిన ఫలప్రదమైన చర్చల పర్యవసానంగా సైప్రస్ సమస్యపై ఒక సమిష్టి అంగీకారం కుదిరిందని, టర్కీతో శాంతి సంప్రతింపుల పునరుద్ధరణకు కావలసిన భూమికను తయారు చేయటం జరిగిందని తెలుస్తున్నది.

మరోవైపు నాటో దురాక్రమణ శక్తులు తమ దుష్ట వ్యూహాన్ని కొనసాగిస్తూనే ఉన్నాయి. దురాక్రమణ సైన్యాలు ఉపసంహరణ జరగలేదు. సైప్రస్‌ను విభజించే ప్రయత్నం ఊడనేడుంది. ఫాసిసు సంస్థ 'ఎవోకా-బి' విచ్ఛిన్న కార్యకలాపాలు సాగిస్తూనే ఉన్నది. ఈ కుట్రలన్నింటికి వ్యతిరేకంగా సైప్రస్ ప్రజలు దేశభక్తియుత శక్తులు సమైక్యంగా నిలబడినపుడే సైప్రస్ స్వాతంత్ర్యం, సర్వం సహాధికారం, భౌగోళిక సమగ్రతకు గ్యారంటీ. సైప్రస్ కమ్యూనిస్టుపార్టీ పేర్కొన్నట్లు ప్రజాస్వామ్య ఎన్నికలద్వారా అధ్యక్షుడయిన మకారియోస్ స్వదేశం రాకే సైప్రస్ ప్రజల అభిప్రాయానుగుణంగా సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తుందని ఆశిద్దాం.

బ్యాంకు డిపాజిట్ల పెరగడంపై ధరల ప్రభావం

విజయవాడ డిసెంబరు 7

డిపాజిట్ల పెరగడం కార్యక్రమంలో రు. 7 లక్షలపైగా పోగుచేసినట్లు పండాబ్ నేషనల్ బ్యాంకు మేనేజర్ శ్రీ పి. శివ శ్రీ మీడియాకు తెలిపారు.

బ్యాంకు డిపాజిట్ల పెరగడం ప్రత్యేకంగా ప్రసంగిస్తూ 233 మంది కొత్త అకౌంట్లు ప్రారంభమయ్యాయన్నారు. ధరల పెరుగుదల, యస్.టి.బి.టి.ఎస్ అదికారులు యిటీవల జరిపిన దాడుల పరంగా తి వాజిట్లు చేయటానికి చాలమంది ముందుకురావటం లేదన్నారు. గతసంవత్సరం లుపేపెరంగా వత్తిడిలోఉంటే రు. 11 లక్షలు పోగుచేయగలగా యీ సంవత్సరం రు. 7 లక్షల 30 వేలు మాత్రమే పోగుచేయగలిగానన్నారు.

ఏరియా మేనేజర్ శ్రీ కె.కృష్ణమూర్తి ప్రసంగిస్తూ బ్యాంకు జాతీయకరణముందు తమబ్యాంకుడిపాజిట్లు రు.350కోట్లు ఉండగా యిపుడు రు. 730 కోట్లకు పెరిగి దన్నారు. జాతీయకరణ అనంతరం తిరిగి మళ్ళు 22శాతం పెరుగుతుండగా, ధరలుపెరుగుదలకారణంగా 1974లో 10 శాతంమాత్రమే పెరిగిందన్నారు.

సీనియర్ యస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖరరావు ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాలలో పైతుంది మొబైల్ బ్యాంక్ ద్వారా ధనాన్ని అందజేయాలని మాచిరాజు.

పూర్వ పార్టీ మేనేజర్ శ్రీ జి. కామేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రద్ధాతల దేవస్థాన ఫైనాన్స్ శ్రీ వి. శోభనాచలం లక్ష్మి అకౌంట్ హోల్డర్స్‌కు బహుమతులు అందజేశారు. (పి. పి.)

భువికి సోయుజ్ రాకకు సన్నాహాలు

మాస్కో, డిసెంబరు 7

సోయుజ్-16 యాత్రికులు అంతరిక్షంలో అరు రోజుల కార్యక్రమం ముగించుకొని భువికి తిరిగి వచ్చే సన్నాహంలో వున్నారని సోవియట్ వార్తా సంస్థ టాస్ తెలిపింది.

మాస్కో కాలమాన ప్రకారం నేడు 12 గంటలవరకు సోయుజ్-16 భూమి చుట్టూ 81 ప్రదక్షిణలు చేసింది.

సోయుజ్ యాత్రికులు అనాటోలి ఫిలిప్చెంకో, వి కొలాయ్ రుకావిష్నికొవ్‌లు డిజ్యుండిలం పొటో పెట్టెది ఒకటి తీశారు. పరికరాలలోని ప్రధాన భాగాలు పరీక్షించటానికి నక్షత్రాలతో నిండివున్న ఆకాశంలో ఒక భాగాన్ని ఫొటోతీశారు. ఈవరికరాలను వచ్చేసంవత్సరంరంజాలై నెలలో సోయుజ్-అపోలో సంయుక్త అంతరిక్షయానంలో పృథ్వీమీ సూర్యగ్రహణం కల్పించటానికి ఉపయోగిస్తారు.

విద్యుత్‌బోర్డు అనుచిత వైఖరి

ఖమ్మం, డిసెంబరు 8

1974 మార్చిలో విద్యుత్ బోర్డు, విద్యుత్ శాఖ మంత్రి యిచ్చిన హామీలను విద్యుత్ బోర్డు రిటైర్డ్ ఉద్యోగుల కార్మికులను విద్యుత్ బోర్డు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ కె. నాగభూషణం ఒక ప్రకటనలో విమర్శించారు.

ఈ నెల 11 వ తేదీ నుండి జరపదలచిన సమ్మెను కార్మికులు లక్ష్యంతో జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రామ్‌సుభాగ్‌సింగ్ ఉద్యమం

జయప్రకాశ్‌కు వ్యతిరేకంగా

న్యూఢిల్లీ, డిసెంబరు 7

శ్రీ జయప్రకాశ్ ఆందోళనమండి ప్రజలను దూరంగా నుండటానికి పుష్కలమాన్ని ప్రారంభిస్తానని నిన్న కాంగ్రెస్‌లో తిరిగి చేరిన మాజీ మంత్రి శ్రీ రామ్‌సుభాగ్‌సింగ్ అన్నారు.

బీహార్‌లో అసలు ఉద్యమం జయప్రకాశ్‌ది కాదని, విద్యార్థులదని ఆయనన్నారు.

ఇటీవల జె. పి ఉద్యమం కోసం పనిచేసినప్పుడు రూపా విద్యార్థుల కోర్కెల విషయమై గట్టిగా చెప్పడం జరిగిందని తెలిపాడు.

గఫూర్ మంత్రివర్గం రాజీనామా సమస్యపై ప్రస్తుతం సమాధానమిస్తూ ఎవరో ఒకవిని వదులుకోవాలని తాను ఎలా కోరగలనని అన్నారు.

బీహార్‌లో కాంగ్రెసు విమర్శలకు గురవుతున్న తరుణంలో కాంగ్రెసులో "ఎందుకు చేరుతున్నారని ప్రశ్నించగా "కాంగ్రెసుకు చెందినవాడిని, నా కళ్ళముందు కాంగ్రెసు పోవడం సహించలేను" అని అన్నారు.

వాస్తవానికి కాంగ్రెసును నేను ఎప్పుడు ఏడలేదు. ఎన్నికలగుర్తుపై సుప్రీం కోర్టు తీర్పుయిచ్చినతర్వాత ఒకే కాంగ్రెసు పార్టీ వున్నది. సిండికేట్‌తో కొంతకాలంగా నా సంబంధాలు బాగాలేవు" అని చెప్పారు

ఎలాంటి షరతులు లేకుండా శ్రీ కామరాజ్‌ను తిరిగి కాంగ్రెస్‌లో చేర్చుకోవాలని కోరాడు.

కాంగ్రెసు పార్టీ యీ సంస్కరణలు, ధాన్యసేకరణ విధానం బాగానే వున్నదని, అయితే అన్ని వర్గాల మధ్య సంవాద, ఆదాయం సరిసమానంగా వుండడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు

103 దుప్పట్లక్రింద నిద్ర

మినియపోలిస్, డిసెంబరు 8

హాకిన్స్, బిర్ అనే ఇద్దరుపుడు కాలేజి విద్యార్థులు నిద్రలో ప్రపంచ రికార్డు స్థాపించారు.

నిద్ర అంటే మామూలు నిద్రకాదు 114 కిలోగ్రాముల బరువాటి బరువుగల 103 దుప్పట్లు మీద కప్పుకుని వారు - కావేపే కావచ్చు- గాఢంగా నిద్రపోయారట.

103 దుప్పట్లు ఒకదానిమీద ఒకటి పరిస్తే వాటి ఎత్తు 2అడుగులకు పైగానే ఉంటుంది.

134 కిలోగ్రాముల బరువుకు మంచం కూలిపోకుండా మంచం కింద ఓ చిన్న కాడు డాక్ పెట్టారట.

103 దుప్పట్ల క్రింద హాస్ నాలుగు గంటలు, బిర్ 15 నిముషాలు నిద్రపోయి మొదటివ్యక్తికి 8 పౌండ్లు, రెండవ వ్యక్తి ఒక పౌను బరువు కోల్పోయారట.

పట్టాల మంజూరులో జాప్యం

పాల్వంచ తా॥ వ్యవసాయ కార్మిక మహాసభ విమర్శ

ఖమ్మం, డిసెంబరు 7

ఎంతో కాలంగా ప్రభుత్వ భూములపైన జరిగి కలిగివున్న నివాస పేద కుటుంబాలకు పట్టాలు యివ్వడంలో కలుగుతున్న జాప్యాన్ని విమర్శిస్తూ ఖమ్మంజిల్లా పాల్వంచ తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ మహాసభ తీర్మానించింది

ఖమ్మంజిల్లా, పాల్వంచ తాలూకా వ్యవసాయ కార్మికసంఘ మహాసభ గత నెల 18 వ తేదీనాడు ఎన్కూరు గ్రామంలో జరిగింది. మహాసభలో పై మేరకు తీర్మానాన్ని ఆమోదించారు మహాసభకు శ్రీ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు పలువురు గ్రామాలనుంచి 50 మంది ప్రతినిధులు హాజరయ్యారు

జిల్లావ్యవసాయకార్మిక సంఘకార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో జరుగుతున్న వ్యవసాయ కార్మికసంఘ కార్యకలాపాలపైన, సంఘ నిర్మాణంపైన పోర్టు యిచ్చారు.

తాలూకా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులుగా శ్రీ బంధ్ల జోగయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ మహ్మద్ ఖాజా మొహినొద్దీన్, కార్యదర్శిగా శ్రీ గడం సీతారామయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ జాటి సత్యంలో పాటుగా 17 గురితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఆ రాత్రి శ్రీ మాదినేని వట్టాదిరామయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. నాగేశ్వరరావు, శాసనసభ్యులు శ్రీచిమ్మాదిరశబ్ అలీ, శ్రీ వి. సూర్యనారాయణ, జిల్లాయువజన సంఘ అధ్యక్షులు శ్రీ అళ్ళ గుడుప్రసాదరావు ఖమ్మం తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ వాసుపల్లి పుల్లయ్య శ్రీ గడం సీతారామయ్యలు మాట్లాడారు. సభలో కనీసం మంది ప్రజలు పాల్గొన్నారు.

సభలు-సమావేశాలు

ఈ నెల 15 వ తేదీ సాయంత్రం 3 గంటలకు శ్రీశైల అంగడి అరుణోదయ అధ్యక్షతన జరిగే సభలో ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘాల సమాఖ్య మహాసభ జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో వారు చేసిన ప్రచారం అంగీకరించి సాధించిన విజయాలపై చర్చ జరిపి పరిష్కరించవలసిన సమస్యలు జరుపుతున్నారని, అందుకనే నెలలో ప్రభుత్వంవారు పిలిచిన పై అధికారులతో చర్చ తీసుకోవాలని అయన విజ్ఞప్తి చేశారు.

వైఫల్యితాలూకాలో అనావృష్టి పరిస్థితి

సహాయ కార్యక్రమాలకై విజ్ఞప్తి

ఒంగోలు, డిసెంబరు 7

శ్రీకాకుళంజిల్లా ఇచ్ఛాపురం తాలూకాలో అనావృష్టివల్ల పెద్దపూర్తిగా పాడైపోయాయి పశుగ్రాసానికి కూడా కొరత ఏర్పడింది.

జిల్లా రైతుసంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఉప్పాడ రామారావు గిరిజన నాయకులు శ్రీ పి. కృష్ణమూర్తి, పాలకొండ పాలకొండ సొసైటీ అధ్యక్షులు శ్రీ యస్. యం. చిన్న, ఉపాధ్యక్షులుగా శ్రీ ఇ. పోలయ్య, కోశాధికారిగా శ్రీ పి. హెచ్. అప్పన్న, కార్యదర్శిగా శ్రీ కె. ముసలిందును, మరో ముగ్గురు డైరెక్టర్లను సమావేశం ఎన్నుకుంది.

సొసైటీకి ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ సమావేశం తీర్మానించింది.

భారత-అల్జీరియాల మధ్య నిపుణుల మార్పిడి

అల్జీర్స్, డిసెంబరు 7

ఉభయ దేశాల మధ్య నూనె, పరిశ్రమల రంగంలో సహకారానికిగల అవకాశాలను పరిశీలించేందుకు భారత - అల్జీరియాలు త్వరలో నిపుణుల కమిటీలను మార్పిడి చేసుకోబోతున్నాయి.

భారత పెట్రోలియం, రసాయనాలమంత్రి శ్రీ కె. డి. మాలవీయగత రెండురోజులుగా యిక్కడ జరుపుతున్న చర్చల సందర్భంగా పై విషయానికి వచ్చారు.

విశాఖలో అ. ర. సం. కవితా గోష్ఠి

విశాఖపట్టణం, డిసెంబరు 7

ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం విశాఖజిల్లా ఆధ్వర్యాన 'అభ్యుదయ కవి సమ్మేళనం' నవంబరు 30, సాయంత్రము 6 గంటలకు జరిగింది. సమ్మేళనానికి డాక్టరు పి అప్పేశ్వరరావు రచన, హిందీభాష అధ్యక్షత వహించారు. సమ్మేళనంలో ఆంధ్రప్రదేశ్ వివిధ జిల్లాల నుంచి ప్రముఖ కవులంతా పాల్గొన్నారు. కార్యదర్శి శ్రీ చాదు సుబ్బారావు కవులను సభకు పరిచయం చేశారు.

ప్రముఖ కవులు శ్రీ గజ్జల మల్లారెడ్డి, శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి, ఎటుకూరి ప్రసాద్, అప్పిడ్డదీపక్, పులుపుల శివయ్య, తిరునగరి రామాంజనేయులు ఎం.రామకోటి, దాట్లరాజు, కృష్ణబాబు సత్యనారాయణ మూర్తి, బాంటి రామారావు స్వీయకవితలు చదివారు.

ఎటుకూరి ప్రసాద్ పాడిన తమ కవిత 'జనం తెలిపమీరారా' సభికుల్ని ముగ్ధుల్ని చేసింది. శ్రీ అప్పిడ్డదీపక్ 'ఉప్పెనలాలేరా' గేయాన్ని పాడి వినిపించారు.

శ్రీ జి. కృష్ణమూర్తి వందన సమర్పణతో సభ ముగిసింది.

అమీర్ ఖుస్రూ సప్తమ శతజయంత్యుత్సవాలు

విశాఖపట్నం, డిసెంబరు 7

భారతీయ జయంత్యుత్సవ మండలి కోరికను పురస్కరించుకొని ఆంధ్ర విశ్వవిద్యాలయ హిందీభాషాసమితి ఆధ్వర్యంలో అమీర్ ఖుస్రూ సప్తమ శతజయంత్యుత్సవాలు గతనెలలో జరుపబడినాయి. ప్రత్యేకించి గోష్ఠి కార్యక్రమం 9, 16 23 తేదీలలో ఏర్పాటు చేయబడింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంతో పాల్గొన్నారు. అమీర్‌ఖుస్రూ వ్యక్తిత్వం గురించి వారి రచనల విశిష్టతను వాటిలో మొత్తం పదిహేను వ్యాసాలు హిందీలోనేకాక తెలుగులోను, ఇంగ్లీషులోను చదువబడినాయి పై కార్యక్రమానికి హిందీ శాఖాధ్యక్షులు ప్రొఫెసరు జి సుందరరెడ్డి అధ్యక్షత వహించారు. అమీర్‌ఖుస్రూ భారతీయ కవి, హిందీ భాషను ప్రప్రథమంగా రూపొందించిన పండితుడు. సంగీత శాస్త్రజ్ఞుడేకాదు మొట్టమొదట భారతీయ భాషలు ఎన్నింటిని సర్వేచేసిన భాషా శాస్త్రవేత్త, మహా మనీషి యిని అధ్యక్షులు తమ ప్రసంగంలో వ్యాసంలో కొనియాడినారు.

విద్యా విధానంలో సమూల మార్పులు

శ్రీ పి.రామమూర్తి డిమాండ్

విజయనగరం, డిసెంబరు 7

పంచాయతీరాజ్ నుండి విద్యా విధానాన్ని పేదలచేయాలని, కొఠారి కమిషన్ సిఫార్సులు ప్రకారం విద్యా విధానం లో మార్పులు చేయాలని రాష్ట్ర టీచర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి డిమాండ్ చేశారు

ఈ నెల 5వ తేదీన యిక్కడి జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పై విధంగా డిమాండ్ చేశారు.

గుప్త ధనాన్ని వెలికి తీయటానికి కర్యలు తీసుకొనాలని అన్నాడు. కేంద్ర ఉద్యోగులతో సమానంగా కరువుభత్యం యివ్వాలని, ఇంటి అద్దె అలవెన్సు కూడా మంజూరు చేయాలని కోరారు.

జిల్లా టీచర్ల యూనియన్ అధ్యక్షులు శ్రీ జి. వి. రమణయ్య ప్రధాన కార్యదర్శి శ్రీ యు. ఎ. నరసింహారావులు ప్రసంగించారు.

సమితి మహారాజ ప్రభుత్వ టి ఇ డి. ట్రైనింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. సి. శర్మ అధ్యక్షత వహించారు.

స్థానిక టీచర్ల యూనియన్ కార్యదర్శి శ్రీ రామరాజు సభ్యులకు స్వాగతం చెప్పగా శ్రీ యస్ ముద్దుకృష్ణ వందన సమర్పణ చేశారు.

వింజమూరు ఫిర్కా రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అక్రమ చర్య

నెల్లూరు, డిసెంబరు 7

నెల్లూరుజిల్లా వింజమూరులో బియ్యం పంపిణీకి 10 మంది డీలర్లున్నారు డీలరు బియ్యం సక్రమంగా పంపిణీ చేయటంలేదని ప్రజలు ఫిర్యాదుచేస్తూనేవున్నారు. ఈనెల మొదటి వారంలో యథాప్రకారం డీలర్లకు బియ్యం వచ్చాయి గ్రామంలో ఎవరికి కార్డులు లేనందున, కాగితాలమీద వేసుకొని డీలర్లకు లిచ్చి యిస్తున్నారు. దీన్ని అవకాశంగాతీసుకొని డీలర్లు చాలామందికి బియ్యం లేవని చెప్పారు.

ఈ విషయంపై వింజమూరు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అయ్యావుపేట్టి కోటారెడ్డి ఈ నెల 8 న వింజమూరు ఫిర్కా రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీ నాగభూషణంకు ఫిర్యాదు చేశారు. శ్రీ కోటారెడ్డి చెప్పిన సమాధానం అధికారం కాదా అనే విషయాన్ని తెలుసుకోవటానికి ప్రయత్నించి సంబంధిత అధికారులు శ్రీకోటారెడ్డిని నానా దూషణలాడారు. పోలీసుకిప్పించి బెదిరించారు. పైగా తనను శ్రీ కోటారెడ్డి అరెస్టు చేయించాలని కోరుతున్నారు. తగిన తర్వాత తీసుకోవాలని అయన విజ్ఞప్తి చేశారు.

సిరిపురం హరిజనుల పంటకు రక్షణ కల్పించాలి

శ్రీ రజబలీ డిమాండ్

ఖమ్మం, డిసెంబరు 8

ఖమ్మంజిల్లా మధిర తాలూకా సిరిపురం గ్రామంలో హరిజనులు వేసుకున్న పంటను భూస్వాములు నాశనంచేయకుండా ప్రభుత్వం వెంటనే తగు రక్షణచర్యలు తీసుకోవాలని కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ మహమ్మద్ రజబలి నేడొక ప్రకటనలో కోరారు.

గ్రామ సమితి పరిధిలోవున్న రెండువందల ఎకరాలలో 200 కుటుంబాలకు చెందిన హరిజనులు వరి, నజ్జ, పెసర పంటలను వేసుకున్నారు.

ఈ 200 ఎకరాల భూమి లిప్తు ఇరిగేషన్ క్రింద నీరారవంతమయింది గతంలో దీనిని గ్రామ భూస్వాములు ఉపయోగించుకుని అత్యల్ప రూపాయలు గడించారు.

గ్రామంలో 200 మంది హరిజన కుటుంబాలకు యీ భూములను సంబంధించి పట్టాలివ్వాలనే తలంపుతో అప్పటి కలెక్టరీ, రెవెన్యూ అధికారులు హరిజనులచేత నేద్యం చేయించారు హరిజన కోఆపరేటివ్ సొసైటీని కూడా ఏర్పాటుచేశారు.

హరిజనులు 40 ఎకరాలలో వరి మిగతా భూమిలో పెసర, నజ్జ పంటలు వేసుకున్నారు అయితే యీ భూమిని హరిజనులకు దక్కనీయకుండా చేయాలనే దుర్బుద్ధితో భూస్వాములు హైద్రాబాద్ యాత్రచేసి వేల రూపాయలు ఖర్చుచేశారు హరిజనులను గ్రామంనుండి బహిష్కరించారు. అయినా హరిజనులు లొంగిపోలేదు.

గతంలో హరిజనులకు యీ భూమి కేటాయింపు సమస్య శాసనసభలో వచ్చినపుడు హరిజనులకు భూమి దక్కే విధంగా చేస్తామని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

అయితే భూస్వాములు రెవెన్యూ సిబ్బందిని వెంటపేసుకుని 150 మంది పోలీసులు అండదండవచ్చి నజ్జ, పెసర పంటలను దోచుకున్నారు

దాదాపు 100 పుట్ల మేరకు అయ్యే వరికోసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ స్థితిలో రెవెన్యూ అధికారులు నోరు మెదపకపోవటంలో హరిజనులకు దిక్కుతోచలేదు.

ఇటువంటి పరిస్థితిలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఖండిస్తూ వెంటనే హరిజనులకు పంట, భూములు దక్కే విధంగా చేయాలని తమ ప్రకటనలో శ్రీ రజబలి కోరారు.

భావ సమైక్యతకు దోహదంచేసేవి సాంస్కృతికోత్సవాలు

మంత్రి కృష్ణారావు వెల్లడి

వరంగల్, డిసెంబరు 7

తెలుగు ప్రజల ఐక్యతను, భావసమైక్యతను పెంపొందించుటకు సాంస్కృతికోత్సవాలు సహాయపడతాయని విద్యామంత్రి శ్రీ యం వి. కృష్ణారావు నేడిక్కడ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన తెలంగాణా ప్రాంత అఖిల భారత తెలుగు సాంస్కృతి కోత్సవాలను ప్రారంభిస్తూ భావసమైక్యతకు భాష ముడిపడి వుందని అన్నారు.

సాధ్యమైతే, వచ్చే ఉగాదినుండి తెలుగు జిల్లాస్థాయిలో అధికార భాషగా చేయాలని విశ్వాసంచిందని తెలిపారు.

ప్రభుత్వ తెలుగు లెక్చరర్ల కొనుగోలుకు 10 లక్షలు కేటాయించిందని, పైపిస్టులకు పునశ్చరణ కార్యాలు ప్రారంభించబడతాయని తెల్పారు.

రానున్న సంవత్సరాల్లో రాష్ట్రస్థాయిలో తెలుగులోను, ఇంగ్లీషులోను ప్రభుత్వం ఉత్తర్వులు అచ్చువేయబడతాయని, క్రమేపీ ఇంగ్లీషు స్థానంలో తెలుగు ప్రవేశ పెట్టబడుతుందని అయన తెలిపారు.

కార్మికశాఖ సూచనను ఆమోదించవద్దు

ఆర్.టి.సి. యాజమాన్యానికి శ్రీ రంగారావు విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 8

పశ్చిమగోదావరి మజ్దూర్ యూనియన్ గుర్తింపుపై కార్మికశాఖ సూచనలను పాటించవలసిందని ఆర్ టి సి మేనేజ్‌మెంట్‌కు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. పి. రంగారావు విజ్ఞప్తి చేశారు. సికిందరాబాద్‌లోని డిపో కార్మికుల సమ్మెకు సంబంధించి ఆయన ప్రసంగిస్తూ ఈ విజ్ఞప్తి చేశారు. ఆ యూనియన్ సక్రమంకాని, దురుద్దేశపూర్వకంగా ఏర్పడిందని ఆయన అన్నారు

డి ఏ ఎస్సెంగ్రేషియా, పిటీ కాంపన్సేటరీ అలవెన్సు యిలవు తిమాండ్లను గురించి ఎదురిస్తూ ఒక ఎస్కిమ్‌పాలు కుదుటబడుతుందని ఆశాభావంతో తానున్నానని, లేని ఎడల "నిబంధనల మేరకు ఎవి" ఉద్యమం కొనసాగుతుందని చెప్పారు.

ఉపాధ్యక్షులు శ్రీ పి. ఎస్ అబ్రహాం అధ్యక్షత వహించారు.

శ్రీయిదులు ఎ రామయ్య, ఎం ఎ సుధాన్, కె ఎమ్ పి. రెడ్డి ప్రసంగించారు

కాజ్‌నారాయణ్ బహిష్కరణ

హైదరాబాద్, డిసెంబరు 7

భారతీయ లోక్‌దళ్ నాయకులు శ్రీ కాజ్‌నారాయణ్ (ఎం.సి.సి) పోలీసు కార్యక్రమం నుంచి బహిష్కరించబడ్డారు. ఉత్తరువులు అందచేశారు.

శ్రీ కాజ్‌నారాయణ్ పిల్లనుండి పాలన్ను చేజేకోనానే అయినను బహిష్కరణ ఉత్తరువులు అందచేశారు.

4 కంపెనీలపై గుత్తపెట్టుబడుల కమిషన్ దర్యాప్తు

న్యూఢిల్లీ, డిసెంబరు 8

గుత్తపెట్టుబడుల వర్తకవ్యాపార విరోధక కమిషన్ అతుల్ (ప్రోడక్ట్స్) లిమిటెడ్ సీతా-జిగ్జే కంపెనీ, సీదాటు కంపెనీ, మోడీ నూలు మిల్లుల వ్యవహారాలను గురించి దర్యాప్తు చేస్తుంది.

వర్తకవ్యాపార విరోధక రిజిస్ట్రారీ ఫిర్యాదుపైన కమిషన్ దర్యాప్తు ప్రారంభించింది

రిజిస్ట్రార్ చేసిన ఫిర్యాదు ప్రకారం ఈ కంపెనీలు సల్పుతున్న తయారు చేయడానికి పూనుకోవడం చేసుకున్నాయి అతుల్ ప్రొడక్ట్సు, సీతా-జిగ్జే కంపెనీల మధ్య కొన్ని రంగుల ఉత్పత్తి సరఫరాకు సంబంధించిన పొందం కూడా జరిగింది ఆ యూడు కంపెనీలమధ్య జరిగినపొందం ప్రకారం సీదాటూ కంపెనీ, మిగతా రెండు కంపెనీలకు సోడియం సాల్టు సరఫరా చేస్తుంది అదే విధంగా సీతా-జిగ్జే, అతుల్ ప్రొడక్ట్సు కంపెనీలమధ్య జరిగిన సాంకేతిక సహకారానికి సంబంధించిన ఒప్పందం ప్రకారం సీదా కంపెనీ కొన్నిఅదనపు రంగుల ఉత్పత్తికి అతుల్ కంపెనీసాంకేతిక పరిజ్ఞానాన్ని అందచేస్తుంది.

ఆ ఒప్పందాల ప్రకారం ఈ కంపెనీలు ఈ క్రింది విధంగా వర్తక వ్యాపారాన్ని చేస్తున్నాయని రిజిష్ట్రారు తెలియచేశారు.

ఒప్పందాల క్రింద ఉత్పత్తులను పరిమితం చేయడం, లగ్గించడం, పంపిణీని నిలుపుదల చేయడం జరుగుతున్నదని తెలిపారు,

పోటీ నివారించే నిబంధనలు, షరతుల క్రింద ఇతర పార్టీలకు ఉత్పత్తులను సరఫరా చేయడంపై పరస్పర ఒప్పందం చేసుకొన్నాయని తెలిపాడు.

కొన్ని అద్దకపు రంగులకు సంబంధించి అతుల్ కంపెనికి సాంకేతిక పరిజ్ఞానం అందచేసే షరతుపై సీతా సాంకేతిక పరిజ్ఞానం అందచేయని కొన్ని అద్దకపు రంగులను అతుల్ సరఫరా చేస్తుంది

జె. పి. కి లాఠీదెబ్బ తగల్లేదని గఫూర్

పాట్నా, డిసెంబరు 5

నవంబరు 4 ప్రదర్శన సందర్భంగా పాట్నాలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు లాఠీదెబ్బ తగల్లేదని ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నేడు శాసనసభలో తెలిపాడు.

ఆ సమస్యపై ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానానికి సమాధానమిస్తూ ఆయన పై విషయం తెలిపాడు.

అయితే ప్రదర్శనపై స్వల్పంగా లాఠీ ఛార్జీ జరిపిన విషయం నిజమే అని, శ్రీ జయప్రకాశ్‌కు దెబ్బ తగులక పోవడమే కాక ఆయనను అరెస్టు అన్ని అవరణ మంచి కాపాడడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నాడు.

"ప్రజాస్వామ్య పరిరక్షణకు నా ప్రాణాన్నైనా ఒడ్డుతాను నా శవం కిందపడ్డ తరువాతనే బిహార్ అసెంబ్లీ రద్దు జరుగుతుంది" అని ఆయన అన్నాడు.

పోలీసు చర్యల సందర్భంగా జయప్రకాశ్‌కు దెబ్బతగిలేవుంటే అందుకు తాను విచారం వ్యక్తంచేసి వుండేవాడినని శ్రీ గఫూర్ అన్నాడు.

లెజిస్లేటర్లను, ప్రభుత్వ అధికారులను ఇళ్ళల్లోంచి, ఆఫీసుల్లోంచి బయటకులాగి రాజీనామాలు ఇప్పిస్తామని జె పి. ఆయన అనుయాయులు బెదిరించారు కాబట్టి నవంబరు 4న జరుగు గుమి కూడకుండా చూడవలసిందిగా తాను ఉత్తరువులు జారీచేసినమాట నిజమేనన్నాడు

అంతకు ముందు రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ దరోగప్రసాద్‌రాయ్ మాట్లాడుతూ నవంబరు 4 ఘటనలను సవిస్తరంగా వివరించారు.

అసెంబ్లీలోకి విద్యార్థుల చొరబాటు

ఎంతగా అడ్డి భద్రతా ఏర్పాట్లు చేసినప్పటికీ నేడు 9 మంది ఎవార్డి కార్యాచరణ కమిటీ కార్యకర్తలు బిహార్ అసెంబ్లీల

సైప్రస్ విభజనను అంగీకరించబోము

మకారియోస్ స్పష్టీకరణ: దేశ ప్రజల సమైక్యతకు కమ్యూనిస్టుపార్టీ పిలుపు

నికోసియా, డిసెంబరు 7

సైప్రస్ విభజనను ఎట్టి పరిస్థితిలోనూ అంగీకరించేది లేదని ఆర్చిబిషప్ మకారియోస్ నేడిక్కడ ప్రత్యేకించిన ఇహిసంగ సభలో స్పష్టం చేశారు.

జూలై 15 సైనికతిరుగుబాటు తర్వాత ఐదు నెలలకు మాతృదేశం తిరిగి వచ్చిన ఆర్చిబిషప్ వాణి వినేందుకు లక్షన్నరమంది ప్రజానీకం వచ్చారు. ఆయన భవంతి వెలువలనే సభ జరిగింది.

తన రాకవల్ల దేశంలో రాజ్యాంగ బద్ధత్వవ్యవస్థ తిరిగి ఏర్పడిందనీ, ఎథేన్స్ పరిస్థానాలకి ఉరిశిక్ష నైనా ప్రియాల్లతో సంప్రదింపులు ప్రారంభిస్తానని చెప్పారు.

ఎన్నికల ద్వారా దేశాధ్యక్షుడైన మకారియోస్ బాధ్యతలను కాళ్యాలికి అధ్యక్షుడు క్లెరిడిస్ యింకా నిర్వహిస్తున్నారు. ఆర్చిబిషప్ నాయకత్వాన ప్రజలంతా సమీకృతం కావాలని క్లెరిడిస్ నేడు పిలుపివ్వాడు.

సైనిక కుట్రను సాయంచేసిన గ్రీస్ల్లో అక్రమదానం యిస్తానని ఆయన చెప్పారు.

దేశాన్ని గ్రీస్, టర్కిష్ ప్రాంతాలుగా విభజించి ఫెడరల్ రాజ్యంలో రెంటిని ఉంచేందుకు టర్కీ వేస్తున్న పథకాలను ఒప్పుకోబోమని చెప్పారు. "ప్రజల బదిలీగాని సైప్రస్ విభజనగాని జరిపే పరిష్కారాన్ని ఒప్పుకోబోము" అన్నారు. దేశం ఉత్తర ప్రాంతంలో టర్కిష్ దళాల ఆక్రమణను ప్రస్తావిస్తూ "సైనిక దుర్యోధనద్వారా ముందే చేసిన నిర్ణయాలకు ఎన్నటికీ తలఒగ్గేదిలేదు" అని నిర్ద్వంద్వంగా ప్రకటించారు.

మకారియోస్ దేశంలో అడుగు పెట్టకుండా కేస్తామన్న గ్రీక్ సైప్రియట్ పాలనా దళం "ఎథేనా-II"పిచ్చన్నకర వర్యలను పాల్పడే దృష్ట్యా ముందుగా గట్టి భద్రత చర్యలు తీసుకోబడ్డాయి. బలగ దళాలు, టర్కిష్ సైన్యాలుకూడా సర్వసన్నద్ధంగా ఉన్నాయి. ఇళ్ళకప్పులపై పోలీసులు గస్తీ తిరిగారు.

ఎథేనా-II గెరిల్లాలకు మకారియోస్ క్షమాదానం ప్రకటించినపుడు "ఎథేనా హంతకుల్ని క్షమించండి క్షమించండి" అంటూ ప్రజలు ఆగ్రహోదేశాలతో నినాదాలిచ్చారు. ఆర్చిబిషప్ చేతులు ఊపుతూ "శాంతించండి! శాంతించండి. వారి పాపాలన్నిటినీ పరిహరిస్తున్నాను. క్షమాదానం ఇస్తున్నాను. ఎందుకంటే దానివల్ల మన ప్రజలలో ఐక్యత, సౌభ్రాతృత్వం ఆశిస్తున్నాను".

ఇంతటి ప్రశాంతమైన వాతావరణలో వారు స్వాగతం పలికిన ప్రజలు నా మండే సంతో ఆశిస్తున్నారని తెల్పి వినాశకరమైన టర్కిష్ దురాక్రమణవల్ల వచ్చిపడిన సమస్యల పరిష్కారాన్ని వారు కొరుకున్నారు" అన్నారు.

"నడండి ముందుకు, ప్రజలు మీతోనే ఉన్నారు" అని సభికులు ముక్తకంఠంతో కేకలు పెట్టారు. అంతటి గొప్ప స్వాగతం చూసిన మకారియోస్ కదిలిపోయారు. ప్రసంగం మధ్యలో చాలాసార్లు కన్నీరు కార్చారు. చాలాసార్లు గొంతుగద్గదమయింది.

అఖండ స్వాగతం

ఐదుమాసాల తర్వాత దేశానికి తిరిగి వచ్చిన ఆర్చిబిషప్ మకారియోస్కు నికోసియాలో నేడు రెండు లక్షలమంది ప్రజానీకం అఖండ స్వాగతం పలికారు.

మకారియోస్ తన భవంతి బాల్కనీ నుండి ప్రజలకు కనిపించి చేతులు ఊపారు. అక్కడి చౌకు, చుట్టుపట్ల సందుగొందులన్నీ ప్రజలతో కిటకిటలాడాయి.

అంతకు ముందామాన బ్రిటిష్ పైలటు విశదిత స్థానంపైన అక్రోతిరిలో దిగారు. బ్రిటిష్ శాంతిదళాల డివిజనల్ కమాండర్, మరో ఇద్దరు అధికారులు మాత్రమే అతనికి కలుసుకున్నారు. సమావేశ అధికారుల గౌరవ వందనాన్ని స్వీకరించిన తర్వాత అయన పత్రికల వారితో మాట్లాడారు:

"ఉద్వేగ బాలు కలగలిసిపోతున్నాయి. ఆనందంగానే ఉన్నానుకోండి. కాని అనేక సమస్యలు ఎదురుపుతాయనిపిస్తోంది" అన్నారు.

క్షమాదానంపై వార్త పిలుపు

సైప్రస్ ప్రజల కై భద్రతాయత్నాలు "పైప్రస్ కార్మిక ప్రజల ప్రగతిశీల వార్త" (కమ్యూనిస్టువార్త) కేంద్ర కమిటీ నేడు పిలుపునిచ్చింది.

కేంద్ర సమస్యను ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజలందరి ఐక్యత అత్యవసరమని కేంద్ర కమిటీ కార్యక్రమ చెప్పింది. "మన అక్షయధారను ఆర్చిబిషప్ వారు దోహదం చేస్తుంది. అలా తెలియకూడా" అని స్పష్టం చేసింది.

అసియా భద్రత

ఎస్. కె. కృష్ణన్ వివరణ

మాస్కో, డిసెంబరు 7

ఆసియా దేశాలమధ్య సహకారం పరిష్కారానికి కృషిచేయాలని, ఎక్కువగా ప్రయోజనకరమైన అర్థిక సహకారం సూత్రాలపై ఆసియా సమస్యల భద్రతాదళ ఆధారపడి ఉంటాయి భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శి శ్రీ ఎస్ కె కృష్ణన్ రెడ్డిగారు అన్నారని టాస్ తెలిపింది.

నయా వలసవాద దోపిడీలను వ్యతిరేకంగా ఆసియా ప్రజలు పోరాడుతున్న పోరాటంలో ఎమర్జెన్సీ భద్రతా లోపం ఎంతో తోడ్పడుతుందని ఆర్థిక స్వాతంత్ర్యం, స్వయంసమృద్ధిసాధనకు దోహదం చేస్తుంది అని శ్రీ కృష్ణన్ అన్నారు.

"హిమగిరి"కి అనుమతి

నౌకాదళంలో చేరడానికి

న్యూఢిల్లీ, డిసెంబరు 8

మజగాన్‌డాక్‌లో నిర్మించబడిన యుద్ధనౌక "హిమగిరి"కి భారత నౌకాదళంలో చేరటానికి అనుమతి లభించింది.

శత్రువు దాడులను ఆకాశంలోనూ, నీటిపైనూ, నీటిలోనూ త్రిప్పికొట్టే శక్తిగల అధునాతన అయుధాలు దానికి పున్నాయి.

ప్రసంగంలో ఇటువంటి అయుధాలు అత్యంత అధునిక నౌకలో యిది ఒకటి

1971 లో జరిగిన యుద్ధం అనుభవాలు, హిందూ మహాసముద్రంలో అమెరికా నౌకాదళ ఉనికి, యింకా యితర అత్యవసర పరిస్థితుల దృష్ట్యా జలాంతర్గాముల రక్షణను సమర్థవంతంగా ఎదుర్కొనడం దీర ప్రాంత దేశాలకు సమస్య అయికూర్చున్నది. హిమగిరి ఇటువంటి ప్రమాదాలను సమర్థవంతంగా త్రిప్పికొట్టగలదు.

దీని పొడవు 124 మీటర్లు, 17 మంది అధికారులు, 250మంది నావికులు యిందులో వుంటారు. ఇది 3000 టన్నుల నీరును తొలగిస్తుంది. దీని నిర్మాణానికి మొదటి యుద్ధనౌక ఐ యస్. యస్. నీలగిరికన్నా రెండు నెలలు ఎక్కువ కాలం పట్టింది. దీని నిర్మాణం 1968 లో ప్రారంభమైంది. 1970 మేలో జలప్రవేశం గావించి పరీక్షలు జరిపారు. 1974 అక్టోబరులో దీని పైనుండి హెలికాప్టర్ రాక పోకలతో సహా అన్ని యుద్ధ విన్యాసాలను పరిక్షించారు

అరకు లోయలో రెండవ నౌకాదళ ఆయుధ గిడంగి

విజయనగరం, డిసెంబరు 8

ప్రతిపాదనలోవున్న తూర్పుతీర నావికదళ రెండవ ఆయుధ గిడ్డంగిని విశాఖ జిల్లాలోని రమణీయమైన ప్రకృతి దృశ్యాలు గల అరకు లోయలో స్థాపిస్తారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు నేడు యిక్కడ వెల్లడించారు

ఇందుకు 320 హెక్టార్లు ప్రభుత్వభూమిలో సహా 560 హెక్టార్లు అవసరమని, ప్రభుత్వ భూమి యివ్వడానికి కేటాయించడం జరిగిందనీ 240 హెక్టార్ల ప్రైవేటు భూమిని స్వాధీనం చేసుకోవలసివున్నదనీ, అయితే గిరిజన ప్రాంతంలో భూమి బదిలీలపై వున్న నిషేధం దృష్ట్యా యిచ్చిందులు ఎదురయ్యాయనీ, అందుకే జాతీయ ప్రయోజనాలదృష్ట్యా ప్రైవేటు భూమిని స్వాధీనం చేసుకునే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నదని ఆయన వివరించారు.

ప్రభుత్వానికి నౌకాదళ తీరప్రాంత భూమి

విశాఖ రేవు ప్రాంతంలోని నౌకాదళ తీరప్రాంత భూమిలో ఒక భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేస్తున్నట్లు తెలిపే పత్రాలను వైస్ అడ్మిరల్ యస్. కుశాల్ గత సాయంత్రం కళాభవన్లో ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావుకు అందజేశారు.

ఈ బదిలీవల్ల తీరప్రాంతంలో బీచ్ రోడ్డును విస్తరించే అవకాశం రాష్ట్ర ప్రభుత్వానికి కలుగుతుంది. ఇది రక్షణ దృష్ట్యా కీలకమైన ప్రాంతమైనందువల్ల (భారత-పాక్ యుద్ధ సమయంలో పాక్ జలాంతర్గామి గాజీ యిక్కడికి కొద్ది దూరంలో ముంచివేయబడింది) బదిలీ చేయటానికి యింతకాలం పట్టింది

పినోచెట్ పెరూ ప్రయాణం రద్దు

కాండిజూగో, డిసెంబరు 7

పెరూ 150 వ స్వాతంత్ర్య వార్షికోత్సవాలకు హాజరయేందుకు బయలుదేరిన చిలీ సైనిక నియంత జనరల్ అగస్టోపినోచెట్ ఆ పర్యటన క్షణంలో ప్రయాణం రద్దుచేసుకున్నాడు. రూపాలో పరిణామం మంత్రి రాల్ రోవా ఉత్సవాలకు రావద్దునని తెలిపినందువల్ల పినోచెట్ అకస్మికంగా ఈ నిర్ణయం తీసుకున్నారు

మానభంగం నేరంపై 7 సం॥ కఠిన శిక్ష

విజయవాడ, డిసెంబరు 7

ఇద్దరు యువకులను మానభంగం చేసిన నేరంపై షేక్ మొహిద్దీన్, నరేడు సుబ్బారావు, [illegible] వారికి 7 సంవత్సరాల కఠిన శిక్ష విధించారు

నడమంత్రపు గత సంవత్సరం డిసెంబరులో యిద్దరు యువకులను మానభంగం చేశారు. యస్ కె శ్రీయం టి. సింగిరెడ్డి శ్రీ వెంకటేశ్వరరెడ్డి దర్యాప్తు చేశారు

ఈ కేసులో ముద్దాయిలైన షేక్ మొహిద్దీన్, నరేడు సుబ్బారావులకు ఆరు టి. సి బస్సు అపి అపహరణం చేసిన నేరంపై యిటీవల రెండు సంవత్సరాల కఠిన శిక్ష విధింపబడింది.

గుంటూరు రికార్డు కార్మికుల సమ్మె

రిక్షా డ్రైవర్ హత్యకు నిరసనగా

గుంటూరు, డిసెంబరు 7

రిక్షా డ్రైవర్ ఇబ్రాయేలు హత్యకు నిరసనగా రిక్షా డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ యిచ్చిన పిలుపు మేరకు పట్టణంలో నేడు రిక్షా కార్మికులంతా సమ్మె చేశారు.

ఆదివారం 11 గంటలకు గాంధీపార్కునుండి ప్రదర్శన జరిగింది. దర్శిద్యాక్షిలు ధరించిన రిక్షా కార్మికులు నినాదాలిస్తూ పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయానికి చేరుకున్నారు. హత్యకు బాధ్యులైన వారిపై కఠిన శిక్షలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె రామచంద్రరావు మెమొరాండం ఇచ్చారు. ఈ విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామనీ, అడిషనల్ ఎస్.పికి కేసును అప్పగించామనీ మాపరం డెంటెంట్ తెలిపారు.

సాయంకాలం తిరిగి కార్మికులంతా ప్రదర్శనగా ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళారు. పేద విద్యార్థులకు ఇన్సూరెన్స్ పథకం క్రింద ఉన్న డాక్టర్ నిర్లక్ష్యవైఖరిని ఖండించారు.

వెంటనే ఆ డాక్టర్‌ను సస్పెండ్ చేసి, విచారించి తగు విధంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆర్. ఎం.ఓ కు మెమొరాండం సమర్పించారు. తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు

అనంతరం జరిగిన సమావేశంలో కార్మిక నాయకులు శ్రీయుతులు కనపర్తి నాగయ్య, జి. పి. కృష్ణారావు గోగినేని సూర్యం, కె రామచంద్రరావు ప్రసంగించారు. మెమొరాండం తీసుకునేందుకు అస్పత్రికి రావడానికి నిరాకరించిన ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంటు పైనరిని ఖండిస్తూ సమావేశం తీర్మానించింది.

విజయనిర్మలకు సన్మానం

విజయవాడ, డిసెంబరు 7

విజయకృష్ణమూవీస్ 'దేవదాసు' చిత్రం విడుదల సందర్భంగా విజయవాడ మెడికల్ అసోసియేషన్ హాలులో నిన్న దర్శకురాలు విజయనిర్మలకు ఆమె అభిమానసంఘంవారు సన్మానం చేశారు.

సభలో శ్రీమతి విజయనిర్మల మాట్లాడుతూ 'దేవదాసు' పోటీచిత్రంకాదు 22సంవత్సరాల క్రితంవచ్చినకథే. నూతన్ యీతరం కోసం తీశాం. 'మీనా' నవలను నవలగా అలాగే శరత్ నవల 'దేవదాసు'ను నవలలాగే చిత్రీకరించాను. ప్రేక్షకులు ఆదరాభిమానాలు చూరగొనగలనే నమ్మకంవుంది అన్నారు. సభకు అధ్యక్షత వహించిన పూర్ణా అధినేత శ్రీ కాదురాజు, శ్రీమతి రాధా మురళీధర్, నవయుగ జనరల్ మేనేజర్ శ్రీ కాట్రగడ్డ నరసయ్య, తుర్లపాటి కుటుంబరావు, శ్రీమతి విజయనిర్మల దర్శకత్వ ప్రతిభను ప్రశంసించారు.

ముందుగా భారతరామా ఎడ్వర్టైజర్స్ శ్రీ లోకుబాబు స్వాగతం చెప్పారు. కుమారి టి. చిన్నమాణి శ్రీమతి విజయనిర్మలను సన్మానించి అసోసియేషన్ తరపున పట్టు చీరను బహూకరించారు.

దేవదాసు నిర్మాత రమానంద్, నిర్వాహకులు రవికుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కుమారి సమత వందన సమర్పణ చేశారు.

అరకు లోయలో రెండవ నౌకాదళ ఆయుధ గిడంగి

విజయనగరం, డిసెంబరు 8

ప్రతిపాదనలోవున్న తూర్పుతీర నావికదళ రెండవ ఆయుధ గిడ్డంగిని విశాఖ జిల్లాలోని రమణీయమైన ప్రకృతి దృశ్యాలు గల అరకు లోయలో స్థాపిస్తారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు నేడు యిక్కడ వెల్లడించారు

ఇందుకు 320 హెక్టార్లు ప్రభుత్వభూమిలో సహా 560 హెక్టార్లు అవసరమనీ, ప్రభుత్వ భూమి యివ్వడానికి కేటాయించడం జరిగిందనీ 240 హెక్టార్ల ప్రైవేటు భూమిని స్వాధీనం చేసుకోవలసివున్నదనీ, అయితే గిరిజన ప్రాంతంలో భూమి బదిలీలపై వున్న నిషేధం దృష్ట్యా యిచ్చిందులు ఎదురయ్యాయనీ. అందుకే జాతీయ ప్రయోజనాలదృష్ట్యా ప్రైవేటు భూమిని స్వాధీనం చేసుకునే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నదని ఆయన వివరించారు.

ఎవరీపరిశోధకులు? ఏమీకథ?

ఇటీవల మద్రాసు నగరంలో ముగ్గురు యువతులు ప్రజాభిప్రాయసేకరణకై పరిశోధన జరుపుతున్నామంటూ కొన్ని నిర్ణీత ప్రాంతాలలో యిళ్ళకు తిరిగారు తాము చేతనాలపై వని చేస్తున్నామని వారు చెప్పారు. ఎవరు పంపారు మీకు చేతనాలు చెల్లిస్తున్నారు? అని కొందరు గృహస్థులు అడిగారు

బెంగుళూరులో ఉన్న ఒక పరిశోధనసంస్థ మాకు ఈ అభిప్రాయసేకరణ నిమిత్తం చేతనాలుచెల్లిస్తున్నారని, వారుచెప్పారు వారు అడిగిన ప్రశ్నలుయిలా ఉన్నాయి:

ఇందిరాగాంధీ ఒక నియంత కాబోతున్నదని మీరు భావిస్తున్నారా?

బీహారులో జయప్రకాశ్ నారాయణ ఉద్యమం గురించి మీ అభిప్రాయం ఏమిటి?

జయప్రకాశ్ నారాయణ ఉద్యమం యితర రాష్ట్రాలకు వ్యాపించకుండను మీరు భావిస్తున్నారా?

బీహార్ ప్రజానీకం తరపున జె.పి పోరాడటం లేదా? లేక బీహారులోని కొన్ని వర్గాల తరపునే పోరాడుతున్నారా?

బీహారులో పోలీసు బాహాటక హింసాకాండ గురించి మీరేమనుకుంటున్నారు?

ఈ ఉద్యమ స్వభావం అభివృద్ధి నిరోధకమైనదని మీరు గట్టిగా అనుకుంటున్నారా?

జయప్రకాశ్ నారాయణ ఉద్యమాన్ని అతివాద చేదావిపర్యం జరగకుండానికి కారణం ఏమిటని మీరనుకుంటున్నారు?

ఈ అన్ని ప్రశ్నలు అత్యంత గర్భితమైన వని వేరే చెప్పనక్కరలేదు. మీరు ఎవరు? బెంగుళూరులో ఈ పరిశోధన సంస్థ నడుపుతున్నది ఎవరు? మున్నగు ప్రశ్నలు అడిగితే వారు యిమిద్దంగా ఏమీ చెప్పడంలేదు

గత అయిదు సంవత్సరాలుగా బెంగుళూరు అమెరికా సి ఐ. ఎ ఏజంట్లు అత్యధికులుగాఉన్న అమెరికా శాంతి దళానికి కేంద్రంగా ఉంది. ఈ యువతులకు నెలకు 300/- యిచ్చే బెంగుళూరు పరిశోధనసంస్థ పిడికీ ప్రమోజనాలకు చెందినసంస్థ అనడానికి జయప్రకాశ్ ఉద్యమం ప్రభావం దక్షిణాదిపై ఎలావుందో తమ పరిశీలన జరుపుతున్నారని అనడానికి అనేక ఆధారాలున్నాయి. పరిశోధకుల పేరుతో, విద్యార్థుల పేరుతో వీరు యిట్టి ప్రజాభిప్రాయ సేకరణ దళాలంటూపంపి తమ కార్యకలాపాలను సాగించుతున్నారు

— బ్లిట్జ్ (నవంబరు 30) సౌజన్యంతో.

పార్లమెంటులో సత్యాగ్రహానికి

డి.ఎం.కె. విముఖత

మదురై, డిసెంబరు 7

పార్లమెంటులో జరుగనున్న సత్యాగ్రహంలో డి. యం. కె చేరబోదని నేడు ఇక్కడ తమిళనాడు ముఖ్యమంత్రి, డి ఎం. కె. అధ్యక్షులైన శ్రీ కరుణానిధి అన్నారు.

దిగువన లై పెన్సులు కుంభకోణంపై సిబిఐ విచారణను పార్లమెంటుకు సమర్పించటానికి అంగీకరించనందువల్ల ప్రభుత్వ పైఖరి కూడా తమకు అంగీకారంకాదని ఆయన అన్నారు.

ఇక్కడ సమావేశమైన డి. ఎం. కె. జనరల్ కౌన్సిల్ నిర్ణయాలను వివరిస్తూ పేరన స్థంభనను తక్షణమే ఉపసంహరించాలని కౌన్సిల్ తీర్మానించిందని ఆయన అన్నారు.

రాజకీయ పార్టీలను కంపెనీల విరాళాలపై మీ అభిప్రాయ మేమని అడగ్గా ఎన్నికలకు కంపెనీల నిధులను డి.ఎం.కె అంగీకరించదని ఆయన అన్నారు.

బ్రిటన్‌కు భారత్ ఆందోళన

లండన్, డిసెంబరు 7

డిగోగార్షియాలో అమెరికా సైనిక స్థావర విస్తరణ ప్రతిపాదనను అమోదించడంవల్ల బ్రిటన్‌కు భారత్ తన ఆందోళన వ్యక్తంచేసింది.

లండన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ బి. కె నెహ్రూ యిటీవల బ్రిటన్ ప్రధాని విల్సన్‌ను కలసిన సందర్భంగా భారత ఆందోళనను తెలియచేశారు.

డిగో గార్షియా దీవిని అణు స్థావరంగా మార్చే ఉద్దేశంతమకుకానీ, అమెరికాకుకానీ లేదని విల్సన్ "హామీ" యిచ్చినట్లు తెలుస్తున్నదని పి. టి. ఐ కథనం.

చక్కెర పరిశ్రమ జాతీయానికై 257 మంది యం.పి.ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 7

చక్కెర పరిశ్రమను జాతీయం చేయాలని 257 మంది కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్లమెంటుసభ్యులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి నేడు యిక్కడ ఒక మెమొరాండం సమర్పించారు

పంచదార అధిపతుల దోపిడీ నుండి కార్మికులను, చెరుకురైతులను, వినియోగదారులను రక్షించటానికి ఈ చర్య అవసరమని వారు పేర్కొన్నారు.

చక్కెర పరిశ్రమను జాతీయం చేయాలని అడుపుచేసే యంత్రాంగమంతా విఫలమైందని వారు పేర్కొన్నారు.

గత సంవత్సరం చక్కెర ఉత్పత్తి కేవలం 32 లక్షల టన్నులు కాగా, పరిశ్రమాధిపతులు రు. 172 కోట్లు సంపాదించారనీ, చక్కెర ఉత్పత్తి అంతకు ముందు సంవత్సరంకన్న చాలా తక్కువని వారు తెలిపారు

చెరకు రైతుల గిట్టుబాటు ధరకూ, చక్కెర ఉత్పత్తి హెచ్చింపుకూ, సరుమతి మార్కెటు అభివృద్ధికీగాను చక్కెర పరిశ్రమను పూర్తిగా పునర్వ్యవస్థీకరించడం అవసరమని మెమొరాండంలో తెలిపారు.

ఈ మెమొరాండంపై శ్రీయుతులు జెండా సింగ్, కృష్ణకాంత్, భగవత్ ఝా ఆజాద్ (అందరూ కాంగ్రెస్) యస్ యం బెనర్జీ (సీపీఎం) (కమ్యూనిస్టులు) లతో సహా 257 మంది సంతకాలు చేశారని పత్రికల వారికి ప్రేమ్‌పాల్ కపూర్ (కాంగ్రెస్ యం. పి.) తెలియచేశారు.

ముంబాయి అదుగుదల క్రింద తీసుకునే 10 రాష్ట్రాల్లోనుకూడా, పాతవిధానాలను కొనసాగించడం ఈ పరిశ్రమ విధ్వంసకులు అంటారు. అన్నిజాతీయీకరణలూ కూడా బహుళజాతీయకంపెనీలతో పరిశ్రమ అమ్మబడ్డాయనీ, చెరకు రైతులను చెరకుధర చెల్లించమను సంవత్సరాల తరబడి వాయిదా వేస్తూ పరిశ్రమాధిపతులు ఎంతో కాజేశారు మొత్తంమీద వీరి ఉద్దేశం అర్థికంకాదా అర్థనేనని వారు స్పష్టంచేశారు.

పేలూమోడీ చర్చలు

బి. ఎల్. డి. తో విలీనంపై

బెంగుళూరు, డిసెంబరు 7

బి ఎల్. డి తో విలీనం సమస్యపై జనసంఘ్, సిండికేట్ నాయకులతో జరిపిన చర్చలు ఎమంత ప్రోత్సాహకరంగాలేవని బి. యల్. డి. ప్రధానకార్యదర్శి శ్రీ పీలూ మోడి నేడిక్కడ విలేకరులతో అన్నారు.

"దేశంలో రెండు పార్టీల పథకాన్ని స్థాపించి, ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే బి. యల్. డి. ఏర్పాటు ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు.

ఒక విలేకరి ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని శ్రీమతిగాంధీ 1976 లో మధ్యంతర ఎన్నికలు జరపాలనుకొంటున్నారన్నారు

జె. పి. "సలహా"

గాడాపూర్, డిసెంబరు 7

రాష్ట్రంలో ఎన్నికలు నివ్వంగా లేనందుకుంటే ఉత్తరప్రదేశ్ ప్రజలు కార్యావరణ కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడి "సలహా" యిచ్చారు.

మున్సిపాలిటీలకు నిధులు

మురికివాడల నిర్మూలనకు

విశాఖపట్నం, డిసెంబరు 7

విజయవాడ, విశాఖపట్నాలలోని మురికివాడల నిర్మూలనకు ప్రభుత్వం అయా మునిసిపాలిటీలకు రు 50 లక్షలు మంజూరు చేసిందని మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ దళ్లసుబ్బారాయుడు నేడిక్కడఅన్నారు

విశాఖపట్నం పోర్టు ట్రస్టువారు రు 7.22 లక్షల ఖర్చుతో బీచ్ రోడ్డును నిర్మిస్తారని ఆయన అన్నారు.

సెప్రస్‌లో ఐరాస దళాల పొడిగింపు

ఐరాస, డిసెంబరు 8

సైప్రస్‌లో ఐరాస శాంతి పర్యవేక్షక దళాలను మరో ఆరు నెలల పాటు పొడిగించాలని ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్డ్‌హీమ్ సిఫార్సుచేసే అవకాశ మున్నదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

భద్రతాసంఘం వచ్చే శుక్రవారం ఈ సమస్యపై చర్చించేందుకు సమావేశం కానున్నది.

బి. యల్. డి. సమావేశం

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, డిసెంబరు 7

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ వెంటనే నిర్మించాలన్న ఆందోళనను అవకాశంగా తీసుకొని అణగిపోయిన ప్రత్యేకవాద శక్తులు తిరిగి రంగంలోనికి ప్రవేశించుటకు తీవ్రంగాప్రయత్నిస్తున్నవి.

విశాఖపట్టణంలో వెంటనే ఉక్కుఫ్యాక్టరీ స్థాపించాలని కోరుతూ విద్యార్థులు, యువతులు ఆందోళన చేస్తున్నారు. దీన్ని అవకాశంగా తీసుకొని కాంగ్రెస్ తరఫున 4 వ తేదీ సాయంత్రం ఆరుండల్ పేట 5 వ లైన్ వద్ద రాంపోస్ జోరూడు ముందు రాత్రి 7 గంటలకు పెద్ద ఎత్తున తరపత్రాలు వెంచి జహీరంగసభ ఏర్పాటుచేశారు. సభకు శ్రీ యస్. వి. యల్. నరసింహారావు కొంచేపు. స్వతంత్రపార్టీ నాయకులు ఇసుముపాటి గోవిందరావు మరికొంతసేపు అధ్యక్షత వహించారు.

ఉన్మాదాలతీరు:

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమ నాయకులు శ్రీ గొట్టు అప్పన్న ఈ సభలో ప్రవేశిస్తూ "ఆంధ్ర రాష్ట్రం విడిపోవిదే విశాఖ ఉక్కుఫ్యాక్టరీదాడు" అని తెల్పివేశారు.

కేంద్ర ప్రభుత్వంగాని, ఆంధ్ర ప్రభుత్వంగాని చేసిన వాగ్దానాలు అమలు జరుపుతారనుకోవటం మనల్ని మనం మోసం చేసుకోవటమేనని అన్నారు.

ఆంధ్ర ప్రజలు జయప్రకాశ్ నడుపుతున్న ఉద్యమం న్యాయానికి, ధర్మానికి కట్టుబడిన పుణ్యమమని ప్రకటించారు.

ప్రత్యేకాంధ్ర ఉద్యమ విద్యార్థి నాయకులలో ఒకరు అయిన డాక్టర్ యలమంచిలి శివాజి మాట్లాడుతూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను బీహారులో అవినీతి, అంతగొందితనం ఆశ్రితపక్ష పాలాలకు వ్యతిరేకంగా ఉద్యమం నడుపుతున్నారని, కీర్తించారు. శ్రీ శివాజి తమ్మవసంగం కొనసాగిస్తూ ఆంధ్రప్రాంతం విడిపోవనిదే అభివృద్ధి జరగదు అని అన్నారు.

శ్రీ వడ్డే శోభనాద్రేశ్వరరావు మాట్లాడుతూ "బూజుపట్టిపోయిన మార్క్సిజాన్ని" అడుపులేని వ్వేచ్ఛా వ్యాపారాన్ని అవుపుకు బారతీయ లోక్ దళ్ పార్టీ ఏర్పడినదని అన్నాడు.

ధరలు పెరుగుటకు కారణాలను శ్రీ శోభనాద్రేశ్వరరావు చెబుతూ "భారీ పరిశ్రమల నిర్మాణం, కాల్వలు, ప్రాజెక్టుల నిర్మాణం వల్ల ప్రభుత్వ నిర్వ్యయమని. పైనాలో జరుగుతున్నట్లు కుటీర పరిశ్రమలు ఏర్పాటుకు పూనుకుంటేనేకాని ధరలు తగ్గవు" అన్నారు.

ప్రజానాట్యమండలి శాఖ ఏర్పాటు

గుంటూరు మంగళదాస్ నగరలో

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, డిసెంబరు 5

స్థానిక మంగళదాస్ నగర్‌లో కళాకారుల సమావేశం ఈనెల 4వ తేదీ రాత్రిజరిగింది.

జిల్లాకన్వీనర్ శ్రీ జంగాల సీతారామయ్య కన్వీనింగ్ కమిటీ సభ్యులు శ్రీయుతులు గుమ్మడి కుటుంబరావు, యమ్. జె. మోహన్‌రావు ప్రజానాట్యమండలి అవశ్యకతను, చరిత్రను వివరించారు. 20 మంది యువకళాకారులు సమావేశంలో హాజరయ్యారు.

అనంతరం శ్రీ గూడా రామయ్య అధ్యక్షులుగాను శ్రీ నీ రైతుబాబు కార్యదర్శిగాను, శ్రీ మోహన్ కోశాధికారిగాను, మరో నలుగురు సభ్యులుగాను కమిటీని ఎన్నుకున్నారు.

వెంటనే ప్రజల సమస్యను చిత్రించు ఔచిత్యవృత్తంగల నాటకాన్ని ప్రదర్శించాలని తీర్మానించారు

యూరప్ భద్రతా మహాసభపై

సోవియట్ ప్రతిపాదన; ఫ్రాన్స్ అంగీకారం

పారిస్, డిసెంబర్ 7

వచ్చే వసంతంలో యూరప్ భద్రతా మహాసభ ముగింపులో 35 మంది దేశాధినేతల శిఖరాగ్ర సభ జరగాలన్న సోవియట్ ప్రతిపాదనకు ఫ్రాన్స్ అంగీకరించింది

ఫ్రాన్స్ అధ్యక్షుడు గిస్కార్డ్ డి ఎస్టాంగ్‌తో మూడురోజుల చర్చల అనంతరం సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ నేడిక్కడి ఓర్లే విమానాశ్రయం నుండి బయల్దేరి మాస్కో చేరుకున్నారు

"యూరప్ భద్రతా మహాసభను సత్వరమే ముగించి, శిఖరాగ్రస్థాయిలో తుది పత్రాలపై సంతకాలు చేసేందుకు మూడవ దశ చర్చలు సాగించేందుకు మంచి ప్రాతిపదిక సృష్టించనుండింది" అని రెండుదేశాల సంయుక్త ప్రకటన తెలిపింది.

త్వరలో జెనీవా మహాసభ

పశ్చిమాసియా పరిస్థితివల్ల "తీవ్రప్రమాదాలున్నాయనీ ఈ విషయమై జెనీవా శాంతి మహాసభను వెంటనే ఏర్పాటు చేయాలనీ సంయుక్త ప్రకటన కోరింది

అక్రమిత అరబ్ ప్రాంతాల నుండి ఇజ్రాయిల్ ఉపసంహరించుకోవాలనీ, ఆ ప్రాంతంలో అన్ని దేశాలూ గుర్తించబడిన భద్రమైన సరిహద్దులలో జీవించేందుకు హక్కుండనీ తెలిపింది.

వియత్నాంపై పారిస్ శాంతి ఒప్పందాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని బ్రెజ్నెవ్, గిస్కార్డ్ తెలిపారు లావోస్ జాతీయ ఐక్యత, శాంతి పునరుద్ధరణపట్ల హర్షం వెలిబుచ్చారు. కాంబోడియా ప్రజలు ఎలాంటి విదేశీ జోక్యమూ లేకుండా తమ సమస్యలను తామే పరిష్కరించుకోవాలన్నారు.

నేటి ఉదయం వారిద్దరూ 45 నిముషాల పాటు తుది సమావేశం జరిపారు. ఇక్కడికి 32 కిలోమీటర్ల దూరాన ఉన్న రెంబొలెట్ వద్ద దారిత్రాత్మక భవంతిలో వారు చర్చించారు. అనంతరం బ్రెజ్నెవ్ పత్రికలవారితో మాట్లాడారు. "నా పర

విద్యానిర్వహణకు నూరుశాతం ప్రభుత్వగ్రాంటు

మునిసిపల్ విద్యారంగంలో అపూర్వ ఘట్టం

ఆంధ్రప్రాంతంలో మున్సిపాలిటీలు నిర్వహిస్తున్న ప్రాథమిక, సెకండరీ పాఠశాలలన్నిటికి నూరు శాతం విద్యాగ్రాంటు 1975 జనవరినుండి లభ్యమవ్వాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

ఇందుకై ఉపాధ్యాయలోకం ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ఎంతోకాలంగా ఆందోళన చేస్తూ వచ్చింది. విద్యారంగాన్ని నిర్వహిస్తున్న పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు, ఎయిడెడ్ సంస్థలకు పూర్తి విద్యావ్యయాన్ని ప్రభుత్వమే భరిస్తూ మున్సిపాలిటీలకు ఆదిగంగా యివ్వకపోవటం అనుచితమని వలవర్యాయలు తీర్మానాలు, విజ్ఞప్తులు ఆందోళనలద్వారా ప్రభుత్వ దృష్టికి తేవటం జరిగింది.

కొన్ని దుర్ఘటనలు

మున్సిపాలిటీలలో తగినంత ఆర్థిక వనరులు లేక ఉపాధ్యాయుల జీతాలు నెలతరబడి బకాయిలు పడుతూండటం తటస్థించింది. ప్రభుత్వం త్వరిత గతిని నిర్ణయాలు చేయకపోవటంతో ఉపాధ్యాయులు అనేక దురవస్థలకు లోనుకావలసి వచ్చింది. చివరకు అప్పులు కూడ పుట్టక వస్తులుండటం తటస్థించింది. మరిపేద మున్సిపాలిటీలైన పామర్రకోట, నర్సాపురం, పెద్దాపురం, అమలాపురం, కదిరి, ఆకివీడు, రాయదుర్గం, ధర్మవరం, హిందూపురం, గూడూరులాంటి మున్సిపాలిటీలలో అనవల టీచర్లకు జీతాలు చెల్లించటం తమవల్ల కాదనవలసి మునిసిపల్ కౌన్సిళ్ళు ప్రభుత్వానికి విన్నపాలు పంపాయి. రాయదుర్గం, నర్సాపురం, పామర్రకోట వగైరాలు కొన్ని మున్సిపాలిటీలు స్కూళ్ళు విరవడికంగా మూతపడేస్తామని తీర్మానాలు పంపినవి.

పామర్రకోట, గూడూరులలో ఉపాధ్యాయులు నీరుసెంటర దీక్షలకు ఉపక్రమించాల్సి వచ్చింది. ఇంకా ఎన్నో భరించరాని కష్టాలకు ఉపాధ్యాయులు గురికావలసి వచ్చింది. కదిరి మునిసిపల్ టీచరు శ్రీమతి లాగ్యమ్మ ఆకలి బాధకు, అప్పుల వత్తిడి, వేదనలు భరించలేక అమువుల దానిండి. నర్సాపురం, పామర్రకోట టీచర్లు సమ్మెలు, నిరాహార వ్రతాలు జరిపారు.

ఫెడరేషన్ కృషి

ఈపరిస్థితులలో మున్సిపాలిటీలకు 100% విద్యా గ్రాంట్లు యివ్వాలని ఫెడరేషన్ 1969 జూన్ 21 తేదీనాడే తొలి పాలిగా తీర్మానిస్తూ ప్రభుత్వాన్ని డిమాండు చేసింది 1970 డిసెంబరు 15న ఆంధ్ర ప్రదేశ్ టీచర్సు యూనియన్, ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషనుల సంయుక్త ఆధ్వర్యాన రాష్ట్ర వ్యాపితంగా మునిసిపల్ పట్టణాలలో ఉపాధ్యాయుల కొన్కలదినం జరిపారు. విజ్ఞప్తిపత్రాలు, టెలిగ్రాములు తీర్మానాలు పంపి ప్రభుత్వవృష్టికి తెచ్చారు. ఆనాటి విహారంగసభల్లో పార్లమెంటు ప్రముఖులు, విద్యావేత్తలు అధికారులు అనధికారులు అందరూ తమ సానుభూతిని వ్యక్తంచేస్తూ యీ డిమాండును ఉద్ఘాటించారు.

నరసింహం కమిటీ

పీడన్నటి పరిణామంగా మున్సిపాలిటీల ఆర్థిక పరిస్థితుల పరిశీలనకై నియమించబడిన సి. నరసింహం కమిటీ పరిశీలనాంతరం మున్సిపల్ విద్యా సంస్థలలో నిబ్బంది వేతనాలు, పాఠశాల నిర్వహణ తీరుతెన్నులనుకూడా చేపట్టి ప్రభుత్వం మెమొరాండం నెం. 5850-H 1-70.2 తేది 12-1.71 గల ఉత్తర్వును జారీచేస్తూ ఆదేశాలిచ్చింది.

ఆకమిటీ ముఖ్యమైన మున్సిపాలిటీలను దర్శించి తమ నివేదిక 7 వ అధ్యాయంలో మున్సిపాలిటీలలో ప్రథమిక, సెకండరీ పాఠశాలల్లో అయ్యే విద్యావ్యయాన్నంతా ప్రభుత్వమే భరించాలని నిర్ద్వంద్వంగా సిఫారసు చేసింది.

కాని మున్సిపాలిటీలు విద్యాసంస్థలను సక్రమంగా నిర్వహించటం లేదని ఒకే చోట ఉపాధ్యాయుడు చిరకాలం ఉండటం మంచిదికాదని ఆనాటి మున్సిపల్ శాఖామాత్యులు శ్రీ మాజిక్యాలరావు ఒక అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ప్రభుత్వమే మున్సిపల్ స్కూళ్ళను స్వాధీనం చేసుకోబోతున్నదని ప్రకటించారు. అంతేకాకుండా కొంతమంది టీచర్లను విధ్వక్షణా రహితంగా వగసారింపు తర్వగా దూర ప్రాంత మున్సిపాలిటీలకు బదిలీలు చేశారు. బదిలీలు ఆపు చేయటకు తగిన కార్యక్రమం తీసుకున్నాము. యథా స్థితిని పరిరక్షించాలని ఆందోళన చేశాం. అవసరమైన చోట్ల కోర్టులకు కూడా వెళ్ళి బదిలీలను ఆపుచేశాం.

ప్రభుత్వ స్వాధీనం వల్ల కొత్త సమస్యలు ఉత్పన్నం అవుతాయని, సీనియారిటీ, ప్రమోషన్, కన్వర్షన్ వగైరాలలో అనేక అవరోధాలు ఏర్పడతాయనీ ఏ మున్సిపాలిటీకి ఆ మున్సిపాలిటీకానే టీచర్లను ఉంచి 100% విద్యాగ్రాంటు ప్రభుత్వం యివ్వాలని అన్ని చేసికిమోక్షను రద్దుపరచి ఒకే ఒక "విద్యాబోర్డు"లను విద్యా సంస్థలను అప్పజెప్పి పర్యంతం ప్రస్తుత పద్ధతే కొనసాగాలని విజ్ఞప్తిచేశాం.

కొన్ని సంఘాలు దూరం జీతాలు లేని నిర్బంధ వసూళ్లల్లో పడికి వేసారి ప్రభుత్వ స్వాధీనం కావాలని కోరినవి.

ప్రభుత్వ తదనంతర

ఈ పరిణామాలన్నీ ప్రభుత్వం శాస్త్రీయంగా 84 లక్షల విద్యాగ్రాంటును వివిధ మున్సిపాలిటీలకు నిధులను చేసింది. కాని ఆ గ్రాంటుకూడా వినియోగించుకోటానికి అనేక సాంకేతిక అవరోధాలు ఏర్పడి కొన్నిచోట్ల ఆ గ్రాంటు వినియోగపడకుండా పోయింది.

ఉభయసభలల్లో ప్రతినిధులు తీవ్ర యత్నాలు ప్రభుత్వవృష్టికితెచ్చారు. చాయిదా తీర్మానాలు ప్రతిపాదించారు 100% గ్రాంటు యివ్వటానికి సూత్రప్రాయంగా అంగీకరించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఆర్థిక వనరులు చక్కబడినప్పుడే యీ పని జరుగుతుందని ప్రకటించింది ఈ లోగా 1974.75 విద్యాసంవత్సరంలో దశలవారీగా సెకండరీ స్కూళ్ళను ప్రభుత్వ నిర్వహణ క్రిందికి తీసుకొంటామని ప్రకటించింది.

ప్రభుత్వం తమ వైఖరిని నిర్ద్వంద్వంగా ప్రకటించక ఉపేక్షాధోరణిని అవలంబించటం ఉపాధ్యాయుల్లో ఆశాంతిని ఆందోళనను కలుగజేసింది.

సెమినార్

1974 మార్చిలో జరిగిన విద్యా సెమినారులో యీ సమస్యం ప్రస్తావనకు వచ్చింది 100% విద్యాగ్రాంటు యివ్వాలని ఫెడరేషన్ ఎన్నటియు ఈ డిమాండును ప్రభుత్వం ముందుంచాయి కాని ప్రభుత్వం అప్పట్లో తమ వైఖరిని ఇమిడ్డమని తేల్చలేకపోయింది.

ఈ లోగా పామర్రకోట, నర్సాపురంవగైరా 12 మరి మీదమున్సిపాలిటీలలో పరిస్థితులు విషమించాయి. 8నుండి 12 నెలలవరకు టీచర్ల జీతాలు చెల్లించని దుస్థితి కలిగింది. ఈ మున్సిపాలిటీలకైనా వెంటనే అవసరమైన గ్రాంట్లు విడుదల చేయాలని ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ పట్టుపట్టింది. శాసనసభ ప్రతిపక్షనాయకులు శ్రీయుతులు వేమూరి పల్లి శ్రీకృష్ణ, వంకా సత్యనారాయణ మరికొందరు యీ విషయం ముఖ్యమంత్రి, విద్యామంత్రులదృష్టికితెస్తూవచ్చారు. ప్రభుత్వం పరిస్థితులు గమనించి పని అర్హత దూపాయలు విడుదల చేసింది. అయినా సమస్య పరిష్కరించబడలేదు 75 సవంవరు నాటికి మరల యదాస్థితి ఏర్పడింది. ఫెడరేషను ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపింది. మున్సిపాలిటీల ఆర్థిక పరిస్థితులు తెలియజేయాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను కోరింది ఫెడరేషన్ మునిసిపల్ కమిషనరు, కలెక్టర్లను ఉత్తరాలు వ్రాసింది. కలెక్టర్లు రిపోర్టులు అందిన మీద ప్రభుత్వం పరిశీలించింది.

ఈ పరిస్థితుల్లో యీనాడు అన్ని మున్సిపాలిటీలకు 100% విద్యాగ్రాంటును 1975 జనవరి నుండి విడుదల చేస్తూ ప్రభుత్వ నిర్ణయం వెలువడింది.

ఆలస్యంగానైనా ప్రభుత్వం యిచ్చిన ఈ సముచిత నిర్ణయాన్ని ఫెడరేషన్ ఆహ్వానిస్తున్నది, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నది.

ప్రభుత్వ కర్తవ్యం

1. ఈవిద్యావిధులు మున్సిపల్ కౌన్సిల్స్ అన్యత్రా వినియోగించి టీచర్ల జీతాలు బకాయి పెట్టకుండా యిచ్చింది పిట్టేపరిస్థితులు గత అనుభవాలదృష్ట్యా కలుగుతుంది అట్టిది ఏర్పడకుండా ప్రభుత్వం తగువర్యలులేనుకోవాలి. పంచాయతిసమితులు, జిల్లాపరిషత్తుల్లో మాదిరి విద్యా విధులు డైవర్టు చేయబడకుండా టీచర్ల జీతాలు, అద్దెలు, కంటింజెన్సీలు, గృహ నిర్మాణాలు, మరమత్తులు మొదలుగగల విడివిడి వద్దుక్రింద గ్రాంట్లు విడుదల చేస్తూ ఏ వద్దుక్రింద మొత్తాలు ఆ వద్దుకే వినియోగించబడు ఖచ్చితమైన ఆదేశాలివ్వాలి.

2. 1975 జనవరి ముందు కాలంలో నిధుల కొరతమూలంగా జీతాలుచెల్లించబడని మున్సిపాలిటీలకు స్టేటుమెంట్లు తెప్పించుకుని తగిన గ్రాంటు విడుదలచేసి టీచర్ల జీతాలు బకాయిలు పూర్తిగా చెల్లించే ఏర్పాటుచేసి యీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి.

3. ఉపాధ్యాయేతర సిబ్బంది, కండక్టర్లు, కంటింజెంటు పార్టుటైం ఉద్యోగులు వగయిరాల సర్వీసులు క్రమబద్ధంచేసి వారి ఉద్యోగ భద్రతతోపాటు వారికి క్రమంగా జీతాలు అందే ఏర్పాటుచేయాలి.

వార్తలు

ఆర్.టి.సి. బస్టాండు అవసరత

మహాశయా,

తూర్పు గోదావరిజిల్లా జొన్నాడ 8000 జనాభా కలిగి జాతీయ రహదారికి, రాజమండ్రి, కాకినాడ, విజయవాడపోవు జంక్షన్‌కు 3 ఫర్లాంగులు దూరంలోవున్నది కాని ఆ జంక్షన్‌లో పైన్రేటు బస్సులు మాత్రమే ఆగుతాయి. ప్రతి రోజు అనేక ఆర్. టి. సి. బస్సులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను ఈ జంక్షన్ గుండా పోవుచున్నా ఒక బస్సుకూడా ఎంతమంది ప్రయాణీకులు వేచి వున్నా ఆగదు. జొన్నాడ, చుట్టుప్రక్కల గ్రామాలైన మూలస్థానం, నాపెళ్ళ, నల్లజర్ల, నర్సిపూడి మున్నగు గ్రామాలలోని ప్రజలు దూర ప్రయాణాలు చేయాలంటే మూలపుమెళ్ళిలో వున్న ఆటోమీదగాని, 4 మైళ్ళదూరంలోవున్న రావులపాలెంగాని వెళ్ళవలసివుంది అంతదూరం వెళ్ళవటానికి, ఒక్కొక్కసారి బస్సులలో ఖాళీలేక విసిగి రావలసివస్తోంది. ఈ విధంగా దూరప్రాంతాలకువెళ్ళే ప్రయాణీకులకు చాలాఇబ్బంది కలుగుతోంది అలమూరు కంటే కూడా జొన్నాడ జంక్షనులో ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా వుంటుంది.

అనేక వ్యయప్రయాసలు "రిక్వెస్టు స్టాపు" అయినా ఏర్పాటు చెయ్యవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినా, ప్రయోజనం శూన్యం

అందుచేత జొన్నాడలో వెంటనే ఆర్.టి.సి. బస్సుస్టాండు ఏర్పాటుచెయ్యవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు

తాడి రామకృష్ణారెడ్డి, బి ఇ.

జొన్నాడ, తూర్పుగోదావరిజిల్లా

రు. 45 కొట్లతో పొట్టేరు నీటి పారుదల పునరావాస ప్రాజెక్టు

ఫ్రెస్టూరు, డిసెంబరు 7

కోరాపుట్‌జిల్లాలో రు.45 కోట్ల ఖర్చుతో పొట్టేరు నీటిపారుదల, పునరావాస ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తుందని అధికారయంత్రంగా తెలుస్తోంది.

ప్రాజెక్టు పూర్తి అయితే 1,50,000 ఎకరాలకు నీటిపారుదల, తూర్పు పాకిస్తాన్ వచ్చిన 11000 కుటుంబాలకు పునరావాసం లభిస్తుంది

మందుల ధరల పెంపును అనుమతి యివ్వరాదని విజ్ఞప్తి

లోక్‌సభలో అన్నిపక్షాలచే

న్యూఢిల్లీ, డిసెంబరు 9

మందులధరలు యింకా పెంచబడుప్రభుత్వం అనుమతి యివ్వరాదని నేడు లోక్‌సభలో అన్ని పక్షాలు చెందిన సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత ఔదార్యాణ పరిస్థితుల్లో ప్రజలు యింకా యిబ్బందులకు గురికాబడతారని వారు తెలిపారు.

రేడియో

మంగళవారం డిసెంబరు 10

శక 1896 ... ఆగ్రహాయన 19

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (7140 కిలోహెర్జ్)

6.10 భక్తిరంజని, శ్యామల దండకం; 7.30 సంగీత సుధ; 7.45 చిత్రసీమ; జీవిత చక్రం, జీవన తరంగాలు, జానకర్త మిశ్రమభాజ్లు; 11.45 ఉన్నత పాఠశాలలకు సాంఘికశాస్త్ర పాఠము 9 వ తరగతికి; 1.10 జయభేరి, తిరువతమ్మ కథ; తులసి, నోము; 2.10 ఉన్నత పాఠశాలలకు ఇంగ్లీష్ పాఠం 8 వ తరగతికి; 5.30 ఎమ్. వెంకటరావు: వీణ; 8.00 శ్రీసాధ - సంగీత నాటిక, రచన: కోపల్లె శివరాం, సంగీతం: యమ్. చిత్తరంజన్; 8.30 సంగీత సుధ; 10.00 యమ్ వెంకటరావు: వీణ; 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కిలోహెర్జ్)

6.05 భక్తిరంజని: దేవభక్తి గేయం; రామకర్ణామృతం, హనుమాన్ చాలీసా; 7.15 సంగీత శిక్షణ (సీనియర్లకు); 7.30 భక్తి ఫిల్మ్ గేయాలు: శ్రీరామ భక్త హనుమాన్ శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం; 8.10 టి. సిహెచ్. కృష్ణమూర్తి: వయొలిన్; 11.45 ఉన్నత పాఠశాలలకు (హై. రిలే); 12.05 టి. సిహెచ్. కృష్ణమూర్తి: వయొలిన్; 1.20 లలిత సంగీతం: పి. కృష్ణమోహన్; 2.10 ఉన్నత పాఠశాలలకు (హై. రిలే); 7.45 యువవాణి: లలిత సంగీతం; 8.00 నాటిక (హై రిలే); 9.45 లలిత సంగీతం: పి. కృష్ణమోహన్; 10.00 రామ్ నారాయణ్ సారంగి; 10 30 ప్రసార సమాప్తి



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీశాఖ సామిల్లు డివిజను : రాజమండ్రి

మారుజాతి కలప వేలము

స్థలము	తేదీ, కాలము	పడుకపనివరము పరిమాణము
గవర్నమెంటు టింబరు డిపో, రాజమండ్రి	19.12.74 గం 10.లు	సుమారు 900 ఘ॥ మీ మారుజాతి కలప జాతివారిగా మరియు లాట్లువారీగా
గవర్నమెంటు సామిల్లు రాజమండ్రి	2.12.74, 9.12.74 16.12.74, 23.12.74 మరియు 30.12.74 గం 9.లు	మారుజాతి కోత నైజులు ప్రతివారము సుమారు 200 ఘ॥ మీ లాట్లువారీగా
	18.12.74 గం. 11 లు	మారుజాతి కోత రుద్దు 125 ఘ॥ మీ 1 లాటుగా
	18.12.74 గం. 11 లు	26.12.74 నుండి 25.1.75 వరకు చిత్రి పొట్లు తీసుకొను హక్కు సుమారు రోజు 50, 60 ఇస్తాలు

ఇతర షరతులు, వివరములు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజను రాజమండ్రి.2 నుండి పొందవచ్చును.

(సం) సి. సుబ్బారావు,

జిల్లా అటవీ శాఖాధికారి.

సామిల్లు డివిజను, రాజమండ్రి.

మీరు ఎదురుచూస్తున్న బూజు నాశకమందు!

డాయ్‌ఫోలటాన్ 'సతత' చర్యగలిగి దీర్ఘకాల ముండగల రక్షణనిస్తుంది.

- జీవసంబంధమై, పాదరస రహితమై 'సతతము' నిల్వ ఉండే చర్య గల్గినది.
- విస్తృత-చర్య గల్గినది— 1005 పైగా బూజు సంబంధమైన తెగుళ్ళను అదుపులో పెడుతుంది.
- దిగుబడిని అధికం చేసేందుకు తోడ్పడుతుంది మరియు పండు యొక్క రంగును పెంచుతుంది.
- విత్తనాలపై వేయవచ్చును. ఎకరానికి అయ్యే ఖర్చు తగ్గిస్తుంది.

వివరాలకు ఈక్రింది అడ్రసుకు వ్రాయండి.

రాల్లీస్ ఇండియా లిమిటెడ్

ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్,

320, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాసు

RALLIS TATA FISON PESTICIDES

రాల్లీస్ ఇండియా లిమిటెడ్

ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్,

21, రేవరిన్ స్ట్రీట్, బొంబాయి 400 00.

DIFOLATAN® is the Registered Trade Mark of Chevron Chemical Company, San Francisco, California, U.S.A., for a sulphenimide fungicide.

UBM-3132 R TEL



మీరు చవిచూసే ప్రతి హనీ బీ బ్రాంది గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్న భాగం ఉంది

హనీబీ బ్రాందీ చవిచూడండి ఒక్క సారి ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి

ఏరికోరిన ద్రాక్ష భారత దేశపు ద్రాక్షపళ్ళ బ్రాందీలోంచి ఉత్కృష్టంగా నైందు చేయబడినది

హనీ బీ బ్రాంది

ఆ ఫ్రెంచి అనుభూతి కోసం!

మార్కెట్ చేయువారు హెర్బర్ట్ సన్స్ లిమిటెడ్

బాటర్ చేయువారు మేర్‌డావెల్ డిస్టిలరీస్

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటరీ ఇంటి పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: ఎ. [illegible] రావు. [illegible]: స్వతంత్ర అండ్ ప్రింటర్స్, విజయవాడ. 520004 R. No. 1138/57